## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:323 | శుక్రవారం,జూన్ 26,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవం:

# హాజరైన ముగ్గురు సీఎంలు

### జల వివాదాలను పరిష్కరించుకుందాం: సీఎం రేవంత్‌రెడ్డి

### నదుల అనుసంధానంతో గుజరాత్‌లో సమృద్ధిగా జలాలు: సీఆర్ పాటిల్





బళ్లారి: కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నూతన గేట్లను ప్రారంభించారు. 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు."తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి..

## భారత్‌లో అమెజాన్ భారీ పెట్టుబడులు..

# మోదీతో సీఈవో భేటీ

●ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సీఈఓ ఆండీ జెస్సీ గురువారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో ఏఐ, క్లౌడ్ సేవలను భారత్‌లో భారీగా విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం రానున్న 5 ఏళ్లలో అదనంగా 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు.



ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సీఈఓ ఆండీ జెస్సీ గురువారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో ఏఐ, క్లౌడ్ సేవలను భారత్‌లో భారీగా విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం రానున్న 5 ఏళ్లలో అదనంగా 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. ఆరు నెలల క్రితం దేశంలో 35 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతామని అమెజాన్ వెల్లడించగా..తాజా ప్రకటనతో తమ మొత్తం పెట్టుబడి ప్రణాళికలు 48 బిలియన్ డాలర్లకు చేరాయని అమెజాన్ సీఈవో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా మోదీతో కలిసిన ఫొటోలను పంచుకున్నారు."భారత్‌లో దీర్ఘకాల వాణిజ్యానికి అమెజాన్ కట్టుబడి ఉంది. 2030 నాటికి ఏఐ, క్లౌడ్ సేవలను భారీగా విస్తరించనుంది. ఇందుకోసం 48 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టనున్నాం. 2030 నాటికి 3.8 మిలియన్ ఉద్యోగాలను కల్పిస్తాం. 80 బిలియన్ డాలర్ల ఇ-కామర్స్ ఎగుమతులను సృష్టిస్తాం.

## క్రూడాయిల్ ధరలో స్థిరత్వం వస్తే సర్‌ఛార్జ్ ఊరట రామ్మోహన్ నాయుడు

●ప్రస్తుతం అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ప్రతి 15 రోజులకోసారి సమీక్షించి దేశీయంగా ఏటీఎఫ్ ధరలను నిర్ణయిస్తున్నారు. మరోవైపు, ఏవియేషన్ సెక్టార్‌కు మద్దతు ఇచ్చేందుకు రూ.10వేల కోట్లతో స్టెబిలైజేషన్ ఫండ్‌ను కూడా కేంద్రం ఏర్పాటు చేసింది.

దిల్లీ: పశ్చిమాసియాలో ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు ధరలు భగ్గుమన్నాయి. ఏటీఎఫ్ ధరలూ ఆకాశాన్ని తాకాయి. దీంతో విమానయాన కంపెనీలు ఫ్యూయల్ సర్‌ఛార్జీలు, అదనపు ఛార్జీలు వసూలు చేయడం మొదలుపెట్టాయి.



## ఖైరతాబాద్ బడా గణేశుడు.. ఈసారి 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా..

2 లో




## ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు హైకోర్టులో స్వల్ప ఊరట

●"ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయలేదు. మీరు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల నుంచి యాజమాన్యాలు వసూలు చేయొద్దంటే కళాశాలను వారు ఎలా నడుపుతారు? రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారు?పెండింగ్ బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారు?" అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.



## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పనులను పరిశీలించిన బాలకృష్ణ

2 లో



# నేను గుంపు మేస్త్రీనే.. నా గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తారు

*ఇబ్బందులున్నా.. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతం*

*"పీఆర్‌సీ విషయంలో కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. అందరం అదనంగా మరో గంట కష్టపడి పనిచేద్దాం. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం అమలులో ఉద్యోగుల శ్రమ, సేవ ఉంది. ఉద్యోగులు అడిగింది చేయొద్దనే ఆలోచన నాలో ఉండదు. కేవలం ఆర్థిక సమస్యల వల్లే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వస్తోంది. ఐదేళ్లకోసారి పాలకులు మారినా.. ప్రభుత్వ ఉద్యోగులు మారరు.*



మిగతాది 2లో

ఫాంహౌస్‌లో ఉన్నవాళ్లకు మూసీ, మెట్రోతో పనిలేదేమో కానీ.. నేను గుంపు మేస్త్రీనే.. అలా అన్నందుకు చాలా మంది అవహేళన చేశారు. అందరూ హేళన చేసినా బాధపడను.. ఈ గుంపంతా నాదే. నా గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తుంటారు. కొందరు మేం దొరలమని.. గడీలు ఉన్నాయని గొప్పగా చెప్పుకొంటున్నారు. నాకు మాత్రం రేవంతన్న అని పిలిపించుకోవడమే ఇష్టం. ఇష్టం, ప్రేమ ఉంటేనే.. సీఎంను కూడా అన్నా అని పిలుస్తారు. మూసీని ప్రక్షాళన చేస్తుంటే నా కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. మెట్రోను విస్తరిద్దామని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు.



## హబ్ అండ్ స్పోక్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

● రానున్న ఆరు వారాల్లో దేశవ్యాప్తంగా ఆరు విమానాశ్రయాల్లో హబ్ అండ్ స్పోక్ సేవలు ప్రారంభం కానున్నట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. నేడు వారణాసిలో హబ్ అండ్ స్పోక్ సేవలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

## రైతుబంధు విషయంలో మరోసారి దగా

●కుసుమ్ పథకంలో వేయికోట్ల మోసం

●సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి



# సంపాదకీయం

## పునర్జాగృత కాంగ్రెస్సే ప్రతిపక్ష బలం

భారతీయ సినిమా చరిత్రలో సీక్వెల్స్ అరుదుగా విజయం సాధించాయి. ప్రేక్షకులు సాధారణంగా ఒరిజినల్ హిట్ సినిమాను చూస్తారు, ఆదరిస్తారు. సీక్వెల్ చూడవచ్చేటప్పటికి కొత్తదనం తగ్గిపోతుంది. కథ నిస్సారమైనదిగా అనిపిస్తుంది. ప్రారంభ సినిమాలో పులకింపజేసిన అనుభూతి అంతగా పునరావృతమవదు. ఇటీవల బాక్సాఫీసు రికార్డులు బద్దలు కొట్టిన 'ధురంధర్' అందుకొక మినహాయింపే అయినా చాలా సీక్వెల్స్ మొదటి హిట్ సినిమా మ్యాజిక్‌ను పునః సృష్టించడంలో విఫలమవుతున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని ఆశ్చర్యకరంగా సవాల్ చేసిన ఇండియా కూటమి.. 2029 సార్వత్రిక ఎన్నికలలోనూ అటువంటి పోటీని సమర్థంగా ఇవ్వగలదా? ఇవ్వగలదనే నమ్మకాన్ని ఇండియా కూటమి 2.0 ఏమాత్రం ఇవ్వలేకపోతోంది. దానికి బదులుగా అంతర్గత నిర్మాణాత్మక ప్రక్షాళనతో దేశ పురాతన రాజకీయ పక్షమైన కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేయవలసిన అవసరమున్నదని చాలామంది భావిస్తున్నారు.మరి గత రెండు సంవత్సరాలలో యమునా నదిలో చాలా నీరు ప్రవహించింది. ప్రధాన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పలు పరాజయాలను మూటగట్టుకున్నది. ఇండియా కూటమికి వెన్నెముకగా నిలిచిన వివిధ ప్రాంతీయ పార్టీలు గణనీయంగా బలహీనపడ్డాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత తిరుగుబాట్లతో కుదేలయిపోతోంది. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) చీలిపోయాయి. ఢిల్లీలో అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ తన ప్రాసంగికతను నిలుపుకునేందుకు నానా ప్రయాసలు పడుతోంది. ఇంకా ఇతర రాష్ట్రాలలోని ప్రతిపక్షాలు అధికారం కోసం ఎంతగా పోరాడుతున్నాయో మనుగడను కాపాడుకునేందుకు అంతగా ప్రాకులాడుతున్నాయి. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమై తమ భావి కార్యాచరణ గురించి సమాలోచనలు జరిపాయి. ఉమ్మడి లక్ష్యం, దార్శనికతతో కంటే 2029 లోక్‌సభ ఎన్నికల అనంతరం నరేంద్రమోదీ తిరిగి అధికారానికి రాకుండా నిలువరించాలనే ప్రగాఢ ఆకాంక్షతో మళ్లీ కలగలసిన రాజకీయ శక్తుల సంకీర్ణంగా ఇండియా కూటమి కనిపిస్తోంది.సమస్యేమిటంటే రాజకీయాలు ఎంతగా అంకగణిత వ్యవహారాలో (ఓట్ల వాటా, సీట్ల సంఖ్య తదితరాలు) అంతగా ప్రజలను సమ్మోహనపరిచే సామర్థ్యం, భావోద్వేగ సంబంధాలతో ముడివడి ఉన్న విషయాలు. సమావేశాలు, సంప్రతింపులతో ఎన్నికల పొత్తులు కుదుర్చుకోవచ్చు. అయితే ఆ పొత్తులలో అవకాశవాదం ఎంతగా ఉన్నదో ఓటర్లు ఇట్టే గ్రహించగలరు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్ పాలన అవినీతిమయమని, బీజేపీతో చాటుమాటు ఒప్పందాలు కుదుర్చుకున్నదని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మరి ఇప్పుడు తృణమూల్, కాంగ్రెస్ నాయకులు ఒకే వేదిక మీద కనిపిస్తున్నారు! కాంగ్రెస్‌కు విరుద్ధంగా ప్రజలకు బీజేపీ ఒక స్పష్టతనిస్తోంది.

ఆ పార్టీ భావజాలంతో మీరు ఏకీభవించకపోవచ్చు, దాని పద్ధతులను మీరు వ్యతిరేకించవచ్చు. అయితే ఆ పార్టీకి నేతృత్వం వహిస్తున్నది ఎవరో ఓటర్లకు తెలుసు, ఆ పార్టీ ఏ లక్ష్యాల కోసం పన్నిస్తుందో బాగా తెలుసు, అధికారం ఎవరి చేతుల్లో ఉందో కూడా మరీ తెలుసు. వర్తమాన భారత రాజకీయాలలో బీజేపీ ప్రాబల్యం కేవలం నరేంద్ర మోదీకి లభిస్తున్న విశేష ప్రజాదరణ ఫలితం కాదు. ప్రతిపక్షం తరచూ చీలికలు పీలికలై పోతుండడం కూడా అందుకొక కారణం. సదా అంతర్గత జగడాలతో, అనిశ్చిత నాయకత్వాన్ని అందిస్తున్న ప్రతిపక్షం వైపు ఓటర్లు ఎందుకు మొగ్గుచూపుతారు? ఈ వాస్తవం దృష్ట్యా ప్రతిపక్షం తన విధానాలు, తీరుతెన్నులను మౌలికంగా మార్చుకోవల్సిన అవసరం ఉన్నది.ప్రతిపక్షాలు ఎదుర్కొంటున్న సవాలు బహుశా ఇండియా కూటమిని పునరుద్ధరించడం కాకుండా మరింత పాత రాజకీయ శక్తి అయిన కాంగ్రెస్ వ్యవస్థను పునరుజ్జీవింప జేయడమేనని చెప్పవచ్చు. ఇది వర్తమాన రాజకీయ కర్తవ్యం. అదలా ఉంచితే భారత రాజకీయాలకు సంబంధించిన బాగా ఆసక్తికరమైన విశేషం ఈనాటి ప్రాంతీయ పార్టీలలో అనేకం కాంగ్రెస్ విశ్వం నుంచి ప్రభవించినవి కావడమే. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ మూలాలు కాంగ్రెస్‌లోనే ఉన్నాయి. ఆ ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ చీలిక వర్గాలు. నాయకత్వ వివాదాలు, రాజకీయ ఆకాంక్షలు, ప్రాంతీయ రాజకీయాల ఒత్తిళ్ల కారణంగా ఆయా ప్రాంతీయ పార్టీల నాయకులు కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకుని స్వంత పార్టీలను నెలకొలుపుకున్నవారే. అయితే విశాల దృష్టితో చూస్తే వారందరూ ఒకే భావజాల ఆవరణంలో ఉన్నవారే, సందేహం లేదు.ఈ పార్టీలన్నీ తమ నామధేయాలు, రాజకీయ అస్తిత్వాల్లో కాంగ్రెస్ ముద్రను ఎందుకు కొనసాగిస్తున్నాయి? ఇందుకు ఒక కారణమున్నది: అవన్నీ కాంగ్రెస్ గర్భాశయం నుంచి పుట్టినవే. గత నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ కుటుంబం వివిధ ప్రాంతీయ పార్టీలుగా చీలిపోయింది. ఆ క్రమంలో బీజేపీ వ్యతిరేక ఓటు చెల్లాచెదురైపోయింది, విభజితమైపోయింది. మరో బలహీన బీజేపీ వ్యతిరేక కూటమిని నిర్మించడానికి బదులు కాంగ్రెస్ చీలిక వర్గాలను పునరేకీకరించే అవకాశాలను ఎందుకు అన్వేషించకూడదు? ఒక విలీనం లేదా కనీసం పరస్పర అవగాహనతో ఒక వ్యవస్థీకృత రాజకీయశక్తిగా ఏర్పడడం కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేస్తుంది. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నానా పార్టీలతో కట్టే కూటమి కంటే పునరుజ్జీవిత కాంగ్రెస్ చాలా మేలు కాదా? ఇదే జరిగితే ప్రతిపక్షాలకు కాంగ్రెస్ ఒక ప్రధాన కేంద్రంగా ప్రభవిస్తుంది. చిన్న చిన్న పార్టీలతో ప్రభావశీలంగా సంప్రతింపులు జరిపేందుకు కాంగ్రెస్‌కు వెసులుబాటు లభిస్తుంది. అటువంటి ఆలోచన నేడు అవాస్తవికమైనదిగా కన్పించవచ్చు. అయితే రాజకీయాలలో అనూహ్య సంభవాలు ఒక సాధారణ సత్యం.గతంలో ఏం జరిగినా, ఇప్పుడు కాంగ్రెస్ కుటుంబం ఇంకా చీలిపోవడాన్ని ఎందుకు అనుమతించాలి? ఏకీకృత కాంగ్రెస్ ఆలోచన సఫలమవ్వాలంటే, తొలుత కాంగ్రెస్ ఆలోచనలు, ఆచరణల్లో మార్పులు రావల్సిన అవసరమున్నది. ప్రాంతీయ పార్టీలు తిరిగి కాంగ్రెస్ ఛత్రం కిందకు రావాలంటే వాటితో అధికారాన్ని, నాయకత్వాన్ని పంచుకోవడానికి కాంగ్రెస్ అంగీకరించాలి. అయితే ఈ విషయంలో బాధ్యత పూర్తిగా కాంగ్రెస్‌కు మాత్రమే ఉన్నదని భావించడం సరికాదు. ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ వ్యక్తిగత అహాలను పక్కన పెట్టి కుటుంబ ఆసక్తులు, స్వల్పకాలిక ప్రయోజనాలకు అతీతంగా ఆలోచించాల్సిన అవసరమున్నది. అన్ని ప్రాంతీయ పక్షాలూ తమ వైయక్తిక ఆకాంక్షలను విశాల జాతీయ రాజకీయ లక్ష్యాలకు లోబరిచినప్పుడు మాత్రమే శక్తిమంతమైన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవిస్తుంది. అప్పుడు మాత్రమే ప్రతిపక్షం.. బీజేపీ వ్యతిరేక శక్తుల సమాహారం స్థాయి నుంచి ఒక సువ్యవస్థిత రాజకీయ ప్రత్యామ్నాయంగా రూపొందగలదు. ఇది మనలను రాహుల్‌గాంధీ వద్దకు తీసుకువస్తుంది. బీజేపీకి ప్రధాన భావజాల సవాల్‌దారుగా రాహుల్ ప్రజల దృష్టిలో ఉన్నారు. గత పది సంవత్సరాలకు పైగా నిరంతర రాజకీయ దాడులను దీటుగా ఎదుర్కొని నిలబడిన రాహుల్ ప్రతిపక్షానికి ఒక పదునైన సైద్ధాంతిక బలాన్ని సమకూర్చడంలో సఫలమయ్యారు. అయితే బీజేపీ వ్యతిరేక భావజాల శక్తిగా ఉండడమే సరిపోదు. ఎందుకని?ఒక వ్యక్తి కేంద్రంగా కాంగ్రెస్‌ను పునర్నిర్మించలేము. కాంగ్రెస్‌కు ఇప్పుడు అనుభవజ్ఞులైన ప్రాంతీయ నాయకులు, యువ నేతలు, సంస్థాగత సామర్థ్యం, విభిన్న రాజకీయ పక్షాలతో సర్దుకుపోయేందుకు మరింత సుముఖత చూపే విశాల వైఖరి చాలా అవసరం. మరీ ముఖ్యంగా అందరినీ కలుపుకుపోగల రాజకీయపక్షంగా వ్యవహరించడంలో తన స్వతస్సిద్ధ సామర్థ్యాన్ని మళ్లీ చూపాలి.2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రతిపక్షాలు ఒక పెద్ద తప్పు చేశాయి. తమ తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో స్పష్టంగా ప్రకటించకపోవడమే ఆ ఘోర తప్పిదం. ఒక విశ్వసనీయ ఉమ్మడి నాయకత్వ నిర్మాణాన్ని సృష్టించడంలో వైఫల్యానికి అదొక తార్కాణం. ఇటీవలి భారత రాజకీయాలలో ఒక గొప్ప సంభావ్యతగా మిగిలిపోయిన నేత నితీశ్ కుమార్. ఆయన రాజకీయ ప్రస్థానం 'ఒకవేళ అలా జరిగి ఉంటే' అన్న ఆసక్తికరమైన ప్రశ్నగా మిగిలిపోయింది. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు తమ ఆకాంక్షలను పక్కన పెట్టి నితీశ్‌ను కూటమి కన్వీనర్‌గా ప్రకటించి, ఆయన నాయకత్వానికి సాధికారత కల్పించి ఉంటే అద్భుతం జరిగి ఉండేది కాదూ?చరిత్ర చాలా అరుదుగా మాత్రమే రెండో అవకాశాన్ని కల్పిస్తుంది. 2029 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ప్రతిపక్షాలు ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకు వాటికి రెండు మార్గాలున్నాయి: పాత సంకీర్ణాన్ని ఒక కొత్త పేరుతో పునరుద్ధరించి, గెలవడానికి ప్రయత్నించడం లేదా ఒకప్పుడు ఉమ్మడి వారసత్వాన్ని కలిగివున్న రాజకీయ శక్తుల పునరేకీకరణ ద్వారా వాస్తవ మార్పులకు పూనుకోవడం. విపక్షాలు ఈ రెండిటిలో ఒకదాన్ని ఎంచుకోవాలి. మొదటిదాని వల్ల ప్రయోజనముండదు. రెండోది సత్వరమే జరగాలి. దీని ద్వారా మాత్రమే వాస్తవ మార్పులకు అవకాశమున్నది. రాజకీయ పునరేకీకరణ కాంగ్రెస్‌ను కేంద్ర స్థానంలో నిలబెడుతుంది. ప్రాంతీయ పార్టీల నాయకులు మరింత బృహత్తర పాత్ర నిర్వహించేందుకు ఆస్కారమిస్తుంది. మరీ ముఖ్యంగా ఓటర్లకు ఒక స్పష్టమైన పోటీని ప్రతిపాదిస్తుంది. ఆ పోటీ ప్రాబల్య బీజేపీ, పునశ్శక్తిమంతమైన కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రత్యామ్నాయానికి మధ్య అని ఓటర్లకు విశదమవుతుంది. సినిమాలో వలే రాజకీయాల్లో కూడా ఒకే కథనం రెండుసార్లు ఆదరణకు, ఆమోదానికి నోచుకోదు. చెప్పవచ్చినదేమిటంటే, ఇండియా కూటమి 2.0 ఒక సీక్వెల్. ప్రతిపక్షానికి నిజంగా అవసరమైనది కాంగ్రెస్ నాయకత్వంలో ఒక నిజమైన రాజకీయ పునఃప్రారంభం.

## వెనెజువెలా భూకంపాలు: 32 మంది మృతి.. మోదీ దిగ్భ్రాంతి

వెనెజువెలాలో సంభవించిన వరుస భూకంపాలతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోగా.. 700 మంది వరకు గాయపడ్డారని తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెల్లడించారు. రాజధాని నగరం కరాకస్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత ధాటికి భవనాలు కూలిపోవడంతో.. శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. దాంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు.

**అండగా ఉంటాం: మోదీ**

వెనెజువెలా ప్రకృతి విలయంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ దేశానికి అండగా ఉంటామని ఎక్స్ వేదికగా వెల్లడించారు.

**తక్షణసాయం చేస్తాం: ట్రంప్**

వెనెజువెలా ప్రజలకు సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా సంసిద్ధంగా ఉండాలని అన్ని ఏజెన్సీలను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వెనెజువెలా ప్రజలను గొప్ప స్నేహితులుగా అభివర్ణించారు. ఇప్పటికే సహాయక బృందాలను మోహరించామని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో వెల్లడించారు.

## నేను గుంపు మేస్త్రీనే.. నా గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తారు: సీఎం రేవంత్

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే.. అది ఉద్యోగుల వల్లేనని విశ్వసిస్తున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం అమలులో ఉద్యోగుల శ్రమ, సేవ ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే అది కూడా ఉద్యోగుల కృషితోనే అని నమ్ముతానన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల ప్రమాద బీమా పథకానికి 14 బ్యాంకులతో ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

ఇబ్బందులున్నా.. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతం

"పీఆర్సీ విషయంలో కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. అందరం అదనంగా మరో గంట కష్టపడి పనిచేద్దాం. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం అమలులో ఉద్యోగుల శ్రమ, సేవ ఉంది. ఉద్యోగులు అడిగింది చేయొద్దనే ఆలోచన నాలో ఉండదు. కేవలం ఆర్థిక సమస్యల వల్లే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వస్తోంది. ఐదేళ్లకోసారి పాలకులు మారినా.. ప్రభుత్వ ఉద్యోగులు మారరు. గతంలో పదేళ్లపాటు పదో తేదీలోపు జీతం వచ్చేది కాదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను కూడా వాయిదాలుగా ఇచ్చింది. ఆర్థికంగా ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా.. నెలలో మొదటి తేదీనే జీతాలు ఇస్తున్నాం. ఉద్యోగులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రారంభించాం. కార్మికుల కుటుంబానికి ఇప్పటికే రూ.కోటి చొప్పున చెక్కులు అందజేశాం.

ఫాంహౌస్‌లో ఉన్నవాళ్లకు మూసీ, మెట్రోతో పనిలేదేమో కానీ..

నేను గుంపు మేస్త్రీనే.. అలా అన్నందుకు చాలా మంది అవహేళన చేశారు. అందరూ హేళన చేసినా బాధపడను.. ఈ గుంపంతా నాదే. నా గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తుంటారు. కొందరు మేం దొరలమని.. గడీలు ఉన్నాయని గొప్పగా చెప్పుకొంటున్నారు. నాకు మాత్రం రేవంతన్న అని పిలిపించుకోవడమే ఇష్టం. ఇష్టం, ప్రేమ ఉంటేనే.. సీఎంను కూడా అన్నా అని పిలుస్తారు. మూసీని ప్రక్షాళన చేస్తుంటే నా కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. మెట్రోను విస్తరిద్దామని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. మూసీ నదిని బాగుచేస్తే బాగుపడేదెవరు?మెట్రోను విస్తరిస్తే ఉపయోగం ఎవరికి?ఫాంహౌస్‌లో ఉన్నవాళ్లకు మూసీ, మెట్రోతో పనిలేదేమో కానీ.. పేదలకు అవసరం"అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## వైకాపా కాపులను పావులుగా వాడుకుంటోంది: సోము వీర్రాజు



రాజమహేంద్రవరం: తెలుగుదేశం పార్టీ కాపులకు సముచిత గౌరవం ఇస్తూ రాజకీయంగా అవకాశాలు ఇస్తుంటే.. వైకాపా మాత్రం కాపులను పావులుగా వాడుకుంటోందని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు ధ్వజమెత్తారు. జగన్ పాలనలో కాపులకు ఏమేర న్యాయం జరిగిందో.. ఎంత గౌరవం దక్కిందో అందరికీ తెలుసని చురకలంటించారు. ప్రతి రాజకీయ అవసరానికి కాపులను వాడుకునే సంప్రదాయాన్ని మానుకోవాలని వీర్రాజు సూచించారు. వైకాపా కాపు నేతలకు ఆ విషయం తెలిసినా.. తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు.

## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పనులను పరిశీలించిన బాలకృష్ణ

తుళ్లూరు: అమరావతిలో నిర్మాణంలో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ పనులను గురువారం సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "హైదరాబాద్‌లో బసవ తారకం ఆస్పత్రి ఇంకా విస్తరణ జరుగుతోంది. అమరావతిలో ఆస్పత్రి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. జులైలో ఫ్లోరింగ్ పనులు మొదలు అవుతాయి. 2028నాటికి మొదటి దశ పనులు పూర్తవుతాయి. నిర్మాణం కోసం వర్కర్లు పగలూ రాత్రి పని చేస్తున్నారు. వర్షాకాలం పనులు కొంత ఆలస్యం అవొచ్చు. ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో ఈ ఆస్పత్రి నిర్మిస్తున్నాం" అని అన్నారు.?

## ఖైరతాబాద్ బడా గణేశుడు.. ఈసారి 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా..

హైదరాబాద్: ఖైరతాబాద్ బడా గణేశుడి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు మొదలయ్యాయి. 69 అడుగుల భారీ విగ్రహం నమూనా పోస్టర్‌ను ఉత్సవ కమిటీ ఆవిష్కరించింది. ఈ ఏడాది 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా ఖైరతాబాద్ గణేశుడు దర్శనమివ్వనున్నాడు. విగ్రహానికి ఓ వైపు సోమనాథ్ జ్యోతిర్లింగం, మరోవైపు కాళీమాత విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. సెప్టెంబర్ 14న వినాయక చవితి పండుగ జరగనుంది. ఈ ఏడాదితో ఖైరతాబాద్‌లో బడా గణేశుడి ఉత్సవాలు ప్రారంభమై 72 ఏళ్లు పూర్తికానున్నాయి.

## భారత్‌లో అమెజాన్ భారీ పెట్టుబడులు.. మోదీతో సీఈవో భేటీ

ఆరు నెలల క్రితం దేశంలో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడతామని అమెజాన్ వెల్లడించగా..తాజా ప్రకటనతో తమ మొత్తం పెట్టుబడి ప్రణాళికలు 48 బిలియన్ డాలర్లకు (రూ.4.53 లక్షల కోట్లు) చేరాయని అమెజాన్ సీఈవో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా మోదీతో కలిసిన ఫొటోలను పంచుకున్నారు."భారత్‌లో దీర్ఘకాల వాణిజ్యానికి అమెజాన్ కట్టుబడి ఉంది. 2030 నాటికి ఏఐ, క్లౌడ్ సేవలను భారీగా విస్తరించనుంది. ఇందుకోసం 48 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టనున్నాం. 2030 నాటికి 38 లక్షల ఉద్యోగాలను కల్పిస్తాం. 80 బిలియన్ డాలర్ల ఇ-కామర్స్ ఎగుమతులను సృష్టిస్తాం. 1.5 కోట్ల మిలియన్ చిన్న వ్యాపారులకు, 40 లక్షల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ ప్రయోజనాలను అందిస్తాం" అని ఆండీ జెస్సీ ఎక్స్ వేదికగా తెలిపారు.

"హైదరాబాద్, ముంబయిలోని ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ల విస్తరణకు ఈ పెట్టుబడులు ఉపయోగించనున్నాం. దీని వల్ల భారత్‌లోని స్టార్టప్‌లు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఏఐ, క్లౌడ్ సేవలను అందిస్తాం" అని అమెజాన్ పేర్కొంది. అమెజాన్ భారీ పెట్టుబడులను మోదీ స్వాగతించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారు. "ఆండీ జెస్సీతో గొప్ప భేటీ జరిగింది. భారత్‌లో అమెజాన్ పెట్టుబడులను స్వాగతిస్తున్నాం. దీంతో యువతకు కొత్త అవకాశాలు ఏర్పడుతాయి. భారత్‌లో పెట్టుబడులకు ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనం" అని తెలిపారు.

## గంగ, కావేరి నదులను అనుసంధానిస్తే భారత్ అన్‌స్టాపబుల్: సీఎం చంద్రబాబు

హోస్పేట: నీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని.. వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరముందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రాజెక్టులు బాగుంటేనే భవిష్యత్తు తరాలకు భరోసా ఉంటుందని చెప్పారు. కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్లు ప్రారంభ కార్యక్రమంలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు.

**తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్లు ప్రారంభోత్సవం: హాజరైన ముగ్గురు సీఎంలు**

"తుంగభద్ర.. మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోంది. ఆరు నెల్లల్లో 33 గేట్లు అమర్చిన అందరినీ అభినందిస్తున్నా. కేంద్ర జలవనరులశాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు తుంగభద్ర తాగు, సాగు నీరు ఇచ్చింది. ఈ నది లేకపోతే చాలా సమస్యలు వచ్చేవి. జలవనరుల సంరక్షణ, సమర్థ నీటి నిర్వహణ మనందరి బాధ్యత. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలో నదుల అనుసంధానం చేయాల్సిన బాధ్యత ఉంది. గంగ, కావేరి నదులను అనుసంధానం చేస్తే భారత్ అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తుంది. సీఆర్ పాటిల్‌కు నదులు అనుసంధానం చేసిన అనుభవం ఉంది. జాతీయ ప్రాజెక్టుగా గోదావరి-కావేరిని కేంద్రం అనుసంధానం చేయాలి" అని చంద్రబాబు అన్నారు

## కేంద్ర సర్వీసులకి పల్నాడు ఎస్పీ బి.కృష్ణారావు బదిలీ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూన్ 25;**
పల్నాడు ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు కేంద్ర సర్వీసులకు డిప్యూటేషన్ పై వెళ్తున్నారు. కేంద్ర హోం శాఖ ఆయనను సీబీఐ ఎస్పీగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన త్వరలోనే పల్నాడు జిల్లా బాధ్యతల నుంచి రిలీవ్ కానున్నారు. కేంద్రంలోని కీలక విభాగమైన సీబీఐకి ఆయన ఎంపిక కావడంతో, నియామక ప్రక్రియపై జిల్లా పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్.



**జనసముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
అమనగల్ మండలంలోని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్.ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ సూచించారు.గురువారం మేడిగడ్డ తాండలో పోలింగ్ బూత్ నంబర్ 197.198 లలో ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్.ఐ.ఆర్ ) ప్రక్రియ లో భాగంగా తాజా ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ఓటర్లందరిని 2002 ఓటరు జాబితాతో అనుసంధానం చేసి మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సర్పంచ్. ఉపసర్పంచ్ బి.ఎల్. ఏ. బి.ఎల్.ఓ లకు ఆదేశించారు. నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే వార్తలు రాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో బిఎల్వో సరోజ. .బిఎల్ఎ. హరిలాల్. లక్ష్మణ్.నాయకులు దేశ్య.నరేష్. సిద్దు. మహేష్.రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో పాల్గొన్న

### మండల అధ్యక్షుడు యనమల మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 25**
కస్తూరిరాజు గారి పల్లి పంచాయతీ, బూతు నెంబర్: 25,26,27లకు సంబంధించిన బి ల్ ఓ మరియు బి ల్ ఏ ల కలిసి టీ డి పి మండల అధ్యక్షులు యనమల మదన్మోహన్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఈ ప్రక్రియలో ప్రతి ఒక్క ఓటరు పాల్గొని అధికారులకు కావాల్సిన పత్రాలు ఇచ్చి వారికీ సహకరించాలి అని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఏవైనా అనుమానాలు ఉంటే ఆయా గ్రామాల్లో కానీ వార్డుల్లో కానీ నియమితులైన బి ల్ ఓ లను సంప్రదించి,ఓటరు సరి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బి ల్ ఓ లు చందన,సునంద, లక్ష్మీకాంతం, బి ల్ ఏ లు రామాంజులు రెడ్డి, లక్ష్మీపతి, మనోహర్,మద్దిలేవుల సింగిల్ విండో అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి , క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం ,గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్ , యాగంటి పాపయ్య, జనార్దన్ రెడ్డి, మండ్ల రామాంజనేయులు, కొత్తపల్లి యోగాంజనేయులు, బుల్లెట్ రమణ, గన్మెన్ రాజు,గంగాల శ్రీనివాసులు, కావలి ఆంజనేయులు, మల్లి చింతకుంట పల్లి బాబు ఓబుల్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులు నిర్విఘ్నంగా జరగాలి..!

### చండీహోమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 25;**
శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థాన నిర్మాణ పనులు నిర్విఘ్నంగా పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. గురువారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన వద్ద నిర్మాణ దశలో ఉన్న ఆలయంలో నిర్వహించిన చండీహోయంలో పాల్గొన్న ఆయన భక్తులతో చర్చించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య, సత్యనారాయణ రెడ్డి, చంటి, గణేష్, చందు, వీరు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల లో జరిగిన ముఖ్య సమావేశం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 25;**
మాచర్ల పట్టణం లో క్లస్టర్ ఇంచార్జ్లకు, యూనిట్ ఇంచార్జ్లకు, బూత్ ఇంచార్జ్లకు గురువారం ముఖ్య సమవేశం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. క్లస్టర్ 3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## అంగళ్లు ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం గుర్తుతెలియని యువకుడు మృతి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 25:-**
అన్నమయ్య జిల్లాల్లో రోడ్డు ప్రమాదం జరిగి యువకుడు మృత్యువాత పడ్డాడు. తంబళ్లపల్లి నియోజకవర్గం లోని, కురబలకోట మండలం, అంగళ్లు ఫ్లై ఓవర్ కింద ఉన్న చెరువు వద్ద గురువారం రోడ్డు ప్రమాదం జరిగి, బైకులో వస్తున్న యువకుడు మృత్యువాత పడ్డాడు. మృతుడి ద్విచక్ర వాహనం ఫ్లై ఓవర్ కిందనే ఉన్న చెరువులోకి దూసుకెళ్లి చనిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న కురబలకోట108సిబ్బంది మృతిచెందాడని నిర్ధారించారు. సమాచారం అందుకున్న ముదివేడు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు ఎవరనేది ఇంకా తెలియరాలేదని చెప్పారు.

## పల్నాడు జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూన్ 25;**
పల్నాడు జిల్లాలోని గుర్తింపు పొందిన (అక్రిడిటేటెడ్) జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఏపీయూడబ్ల్యూజే) పల్నాడు జిల్లా కమిటీ ఇచ్చిన వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ఆమె, జూన్ 25న ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. 2026 - 2027 విద్యా సంవత్సరానికి గాను, మానవతా దృక్పథంతో ఈ ఫీజు రాయితీని తప్పనిసరిగా అమలు చేయాలని ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల కరస్పాండెంట్లను కోరారు. ఈ ఉత్తర్వులను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ)తో పాటు జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులందరికీ (ఎంఈఓ లు) కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.




కృతిక శుక్లా, పల్నాడు జిల్లా కలెక్టర్.



PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, PALNADU DISTRICT
Present : Smt. Dr. Kritika Shukla, I.A.S.,

E. File No. REV02-GM/659/2026-DT(H3)-PLND, Date : 25.06.2026.

Sub: Representations - Palnadu District – Representation filed by Andhra Pradesh Union of Working Journalists (APUWJ) Palnadu District for providing of 50% fee concession to Journalists Children who are studying in Private Educational Institutes in Palnadu District - Instructions – issued – Reg.
Ref: Representation of the Andhra Pradesh Union of Working Journalists (APUWJ), Palnadu District Unit Dt:16.06.2026.

...oo0oo...

In the reference cited, the Andhra Pradesh Union of Working Journalists (APUWJ) Palnadu District Committee Palnadu has requested for providing of 50 % fee concession to Journalists' children in Private Educational Institutions in Palnadu District.

In this connection, the District Educational Officer, Palnadu and all the correspondents of Private Unaided Schools in the District are requested to consider for providing 50% fee concession to the Children's of Accredited Journalists in the District for the academic year 2026-2027 and also on humanity grounds without fail.

The District Educational Officer, Palnadu and all the Mandal Educational Officers in the district are hereby instructed to take necessary action in the matter.

Receipt of these proceedings should be acknowledged.

Encl: As above

Yours faithfully,
Collector & District Magistrate,
Palnadu.

To
The District Educational Officer, Palnadu for taking necessary action.
All the Deputy Educational Officers / Mandal Educational Officers in the district.
All the correspondents & Headmasters of all Private unaided Schools in the district.
Copy to the Andhra Pradesh Union of Working Journalist (APUWJ), Palnadu District Committee, Palnadu.

## దేవస్థాన ఆదాయం నుండి గ్రామాభివృద్ధికి వాటా 40/. కేటాయించాలి

### శ్రీ లక్ష్మీదేవి దేవస్థాన ఆలయ ఈవోని కోరిన చింతగూడ గ్రామస్థులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కంద్లే శ్రవణ్ కుమార్**
జూన్ 25 ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలోని చింతగూడ గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీదేవి దేవస్థానం ఆలయ ఆదాయంనుండిగ్రామాభివృద్ధికోసం పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీకి వాటా కేటాయింపు జరుపాలని చింతగూడ గ్రామస్థులు ఆలయ అధికారులను కోరారు.
లక్ష్మీదేవి ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల వలన గ్రామంలో రోడ్లు దెబ్బతింటున్నాయని, గ్రామంలో ఆలయం ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామాభివృద్ధి మరియు గ్రామంలోని ఇతర ఆలయాల అభివృద్ధి జరిగిందేమీ లేదని గ్రామస్థులు అధికారులతో వాదించారు.
గ్రామదేవత ఆదాయం ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఈమేరకు గురువారం రోజున ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులకు గ్రామపంచాయతీ తీర్మానంతో కూడిన వినతిపత్రాన్ని మండల పరిషత్ తాజా మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆలయ ఈవో రవికి అందజేసారు. కార్యక్రమంలో గ్రామస్థులు ఆసంపెల్లి అనిల్, నాగుల అభిలాష్, గ్రామ వార్డు మెంబర్లు మేకల అక్షయ్ కుమార్, ఆరె శ్రీనివాస్, కొండుకూరి సురేష్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు




## ఆంజనేయా స్వామి ఆశ్శీసులు అందరిపై ఉండాలి.

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
గురువారం మాడుగుల మండలంలోని నల్లవారిపల్లి గ్రామంలో.శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన.. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు & టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..
శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, శాంతి సామరస్యాలతో జీవించాలని ఆకాంక్షించారు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంచుతాయని పేర్కొన్నారు,
అలాగే.గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్ల ఆలయాన్ని సందర్శించి,ఆలయఅభివృద్ధికితనవంతు తోడ్పాటును అందిస్తానని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో.. గ్రామ సర్పంచ్ ఎల్లగొండ్ల జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు విజయ రెడ్డి, స్థానిక సీనియర్ నాయకులు మల్లయ్య,యాదగిరి, పెద్దయ్య, మల్లేష్,పాండు, నరసింహ,సుభాష్ తదితరులతో పాటు గ్రామ పెద్దలు,భక్తులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతగిరి జనసేనలో ఆనందోత్సాహం

### పార్లమెంట్ సమాచార కమిటీ సభ్యులుగా నియమితులైన కూర రమేష్‌కు మండల అధ్యక్షులు చిట్టం మురళి ఘన సన్మానం



**అనంతగిరి జనసముద్రం న్యూస్:26**
అనంతగిరిమండలజనసేనపార్టీలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. జనసేన పార్టీ అరకు పార్లమెంట్ సమాచార కమిటీ సభ్యులుగా అనంతగిరి మండల ఉపాధ్యక్షులు కూర రమేష్ నియమితులవడం పట్ల మండల అధ్యక్షులు చిట్టం మురళి హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిట్టం మురళి స్వయంగా కూర రమేష్‌ను తన నివాసానికి ఆహ్వానించి, బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తున్న కూర రమేష్‌కు ఈ బాధ్యత రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, “మా అనంతగిరి మండలానికి ఈ స్థానం దక్కడం ఎంతో గర్వకారణం. పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడిన కూర రమేష్‌కు అధిష్ఠానం గుర్తింపు ఇవ్వడం సంతోషకరం. ఆయనకు వచ్చిన ఈ బాధ్యత మండలంలోని జనసేన కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుంది. భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధి కోసం మరింత సమర్థవంతంగా పనిచేస్తారని నమ్ముతున్నాను“ అని అన్నారు.
కూర రమేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలు, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేస్తూ అరకు పార్లమెంట్ పరిధిలో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తానని చెప్పారు.
మండల అధ్యక్షులు చిట్టం మురళి చేసిన ఈ ఆత్మీయ సన్మానం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కష్టపడిన వారికి జనసేన పార్టీలో ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందనే విషయాన్ని కూర రమేష్ నియామకం మరోసారి నిరూపించిందని ఆయన పేర్కొన్నారు.
అనంతగిరి మండలానికి చెందిన నాయకుడికి అరకు పార్లమెంట్ స్థాయి బాధ్యత రావడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ గుర్తింపు ద్వారా మండలానికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని, కూర రమేష్ తన కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీకి, ప్రజలకు మరింత సేవ చేయాలని మండల అధ్యక్షులు చిట్టం మురళి ఆకాంక్షించారు.
సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరగగా,కూర రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని చిట్టం మురళి అభినందించారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు పార్టీ బలోపేతం, ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఓ .పి .ఎస్ అమలు సువర్ణఅధ్యాయం:-పాలాభిషేకం చేసిన ఏ. పి. యూ. ఎస్







**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 25**
25.06.2026 తేదీన ఉదయం 10 గంటలకు ఏ పి యూ స్ స్థానిక కార్యాలయం రాయచోటి నందు 2003 డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా నియమితులైన 10,715 ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింప చేస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సువర్ణ అధ్యాయమని దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు , ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ల ఫోటోలకు పాలాభిషేకం చేస్తూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు మరియు ఏ పి యూ స్ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపియూస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ముందు ఫ్యామిలీ పెన్షన్, గ్రాటిట్యూడ్ మరియు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వడం కూటమి ప్రభుత్వం తీసుకున్న సహసోపేతమైన నిర్ణయమని అన్నారు.
ఇదేవిధంగా భవిష్యత్తులో మిగిలిన సి పి స్ ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి వారికి కూడా సత్వర న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు మరియు జిల్లా సహా అధ్యక్షులు నాగేంద్రబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయం వేలాది మంది ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలకు భవిష్యత్తు భరోసా కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలాజీ, జిల్లా మీడియా ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సుబ్బరాయుడు, నాగేంద్రప్రసాదు, నాగేంద్రబాబు , రేపన ఆంజనేయులు,రామ్మోహన్ రెడ్డయ్య రాజు, మనోహర్, జనార్ధన, ప్రవీణ్, శ్రీనివాసులు, ఆంజనేయులు, చలపతి, నాగరాజు మరియు 2003 ఉపాధ్యాయులు

# ఎస్వీఆర్ డిగ్రీ & కృష్ణ వేణి జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 25:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాను ఈ నెల ది:30-06-2026 (మంగళవారం) వ తేదిన ఉ. 09.గం//లకు కృష్ణవేణి జూనియర్ కళాశాల, మాచర్ల, పల్నాడు జిల్లా, నందు మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యొక్క గోడ పత్రికను మాచర్ల నియోజకవర్గ శాసనసభసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వారి కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాచర్ల నియోజకవర్గ మరియు పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సుమారు 20 కంపెనీలు పాల్గొంటున్నాయి. టీం కంప్యూటర్స్, మెడ్ ప్లస్,హీరో మోటార్ వర్క్స్, టాటా ఎలక్ట్రానిక్స్, ఎన్.ఎస్.ఇన్స్ట్రుమెంట్స్,అపోలో టైర్స్, యమహా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్



మరియు హెటిరో డ్రగ్స్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేశారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 15,000 నుండి 35,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి & ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వై.వెంకట్రామయ్య, పల్నాడు జిల్లా ఉపాది కల్పన అధికారి యం.రవీంద్ర, కిరణ్ మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటియఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసీ, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-35 సం.ల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

చిరునామా: తేదీ30-06-2026సమయం :- ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు ఇంటర్వ్యూలు జరుగును. స్థలం :- కృష్ణవేణి జూనియర్ కళాశాల, ఆర్.టి.సి బస్టాండ్ ఎదురు,మాచర్ల, పల్నాడు జిల్లా. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:కిరణ్: 7842747682, శ్రీకాంత్: 9492158153 ఔత్సాహిక యువతీ, యువకులు ముందుగా https://naipunyam.ap.gov.in/ అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.

గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ, యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందురిజిస్ట్రేషన్చేసుకోవచ్చు అని గమనించగలరు.

# నేటి నుండి రొట్టెలపండగ

- రొట్టెల పండుగకు విస్తృత ట్రాఫిక్ ఏర్పాట్లు
- భక్తులు సూచించిన పార్కింగ్ ప్రాంతాలను వినియోగించుకోవాలి
- నెల్లూరు సిటీ ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి




**నెల్లూరు, జూన్ 25: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరులోని బారా షాహీద్ దర్గా వద్ద జూన్ 26 నుండి 30 వరకు నిర్వహించనున్న రొట్టెల పండుగ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నెల్లూరు సిటీ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

రొట్టెల పండుగ పోలీస్ బందోబస్త్‌లో భాగంగా జూన్ 25 నుంచే భక్తులు, సందర్శకుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ విధానాన్ని అమలు చేయనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

చెన్నై, గూడూరు వైపు నుంచి వచ్చే వాహనాలు అయ్యప్పగుడి మినీ బైపాస్ మార్గంలో ఓ-మార్ట్ సమీపంలోని సైన్స్ పార్క్, అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను వినియోగించుకోవాలని సూచించారు.

విజయవాడ, కావలి, కడప, ఆత్మకూరు, బుచ్చి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు జాతీయ రహదారి-16 మీదుగా ఎస్వీజీఎస్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన పార్కింగ్‌లో వాహనాలను నిలపాలని తెలిపారు.

జొన్నవాడ మార్గం నుంచి వచ్చే వాహనాలు డీఎస్ఎన్ మినీ ఫంక్షన్ హాల్ ముందు, వెనుక భాగాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలను వినియోగించుకోవాలని సూచించారు.

రాపూరు, పొదలకూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ప్రసార భారతి (ఆల్ ఇండియా రేడియో స్టేషన్) సమీపంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వాహనాలను నిలపాలని తెలిపారు.

భక్తుల సౌకర్యార్థం అన్ని పార్కింగ్ కేంద్రాల్లో బయో టాయిలెట్లు, తాత్కాలిక టెంట్లు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

బట్వాడిపాలెం సెంటర్, డీఎస్ఆర్ జంక్షన్, పెట్రోల్ బంక్ జంక్షన్, పొదలకూరు రోడ్డు జంక్షన్ ప్రాంతాల నుంచి దర్గా వైపు అనుమతి లేని వాహనాలకు ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. అలాగే రొట్టెల పండుగ సందర్భంగా దర్గా పరిసర ప్రాంతాల్లో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీలు తదితర భారీ వాహనాల రాకపోకలను నిషేధించినట్లు తెలిపారు.

భక్తులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు సహకరించి, సూచించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే వాహనాలను నిలిపి రొట్టెల పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని నెల్లూరు సిటీ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# రొట్టెల పండుగకు విస్తృత ట్రాఫిక్ ఏర్పాట్లు



- భక్తులు సూచించిన పార్కింగ్ ప్రాంతాలను వినియోగించుకోవాలి
- నెల్లూరు సిటీ ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి

**నెల్లూరు, జూన్ 24:**
నెల్లూరులోని బారా షాహీద్ దర్గా వద్ద జూన్ 26 నుండి 30 వరకు నిర్వహించనున్న రొట్టెల పండుగ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నెల్లూరు సిటీ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

రొట్టెల పండుగ పోలీస్ బందోబస్త్‌లో భాగంగా జూన్ 25 నుంచే భక్తులు, సందర్శకుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ విధానాన్ని అమలు చేయనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

చెన్నై, గూడూరు వైపు నుంచి వచ్చే వాహనాలు అయ్యప్పగుడి మినీ బైపాస్ మార్గంలో ఓ-మార్ట్ సమీపంలోని సైన్స్ పార్క్, అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను వినియోగించుకోవాలని సూచించారు.

విజయవాడ, కావలి, కడప, ఆత్మకూరు, బుచ్చి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు జాతీయ రహదారి-16 మీదుగా ఎస్వీజీఎస్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన పార్కింగ్‌లో వాహనాలను నిలపాలని తెలిపారు.

జొన్నవాడ మార్గం నుంచి వచ్చే వాహనాలు డీఎస్ఎన్ మినీ ఫంక్షన్ హాల్ ముందు, వెనుక భాగాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలను వినియోగించుకోవాలని సూచించారు.

రాపూరు, పొదలకూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ప్రసార భారతి (ఆల్ ఇండియా రేడియో స్టేషన్) సమీపంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వాహనాలను నిలపాలని తెలిపారు.

భక్తుల సౌకర్యార్థం అన్ని పార్కింగ్ కేంద్రాల్లో బయో టాయిలెట్లు, తాత్కాలిక టెంట్లు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

బట్వాడిపాలెం సెంటర్, డీఎస్ఆర్ జంక్షన్, పెట్రోల్ బంక్ జంక్షన్, పొదలకూరు రోడ్డు జంక్షన్ ప్రాంతాల నుంచి దర్గా వైపు అనుమతి లేని వాహనాలకు ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. అలాగే రొట్టెల పండుగ సందర్భంగా దర్గా పరిసర ప్రాంతాల్లో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీలు తదితర భారీ వాహనాల రాకపోకలను నిషేధించినట్లు తెలిపారు.

భక్తులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు సహకరించి, సూచించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే వాహనాలను నిలిపి రొట్టెల పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని నెల్లూరు సిటీ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# రాయచోటికి ఎంజేపీ గురుకులం మంజూరు బీసీ విద్యార్థుల విద్యా ప్రగతికి మరో మైలురాయి , మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషి హర్షనీయఓ పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 25**
రాయచోటి ప్రాంత విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించిందని, మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) గురుకుల పాఠశాల మంజూరు కావడం బీసీ విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు గొప్ప వరమని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న పేర్కొన్నారు. ఈ నిర్ణయం గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితల దూరదృష్టితో పాటు రాయచోటి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక చొరవ ఫలితంగానే ఈ



గురుకులం మంజూరైందని ఆయన తెలిపారు. ఎంజేపీ గురుకులం ద్వారా బీసీ విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య, వసతి, ఆహారం, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులు ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ గురుకులం ఒక బలమైన వేదికగా నిలవనుందని అన్నారు.

రాయచోటి ప్రాంత విద్యాభివృద్ధికి ఇది ఒక చారిత్రాత్మక ముందడుగని, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే నిర్ణయంగా నిలుస్తుందని అంకన్న అభిప్రాయపడ్డారు. బీసీ విద్యార్థుల విద్యా అభివృద్ధి, సామాజిక సాధికారత కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కోరుతూ, గురుకులం మంజూరుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం మరియు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బండపల్లె గ్రామం వెంకటరెడ్డి గారిపల్లెలో పలు కుటుంభాలను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 25**
రామాపురం మండలం బండపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిగారిపల్లె నివాసి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి డ్రైవర్ లక్ష్మయ్య సోదరుడు చిన్నలక్ష్మయ్య భార్య చిట్టెమ్మ బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. గురువారం వెంకటరెడ్డిగారి పల్లెకు మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి వెళ్లి మృతురాలి చిట్టెమ్మ కుటుంభ సభ్యులను పరామర్శించారు.ఆమె మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాద సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.

అనంతరం వెంకటరెడ్డిగారిపల్లెలోనే చేయి విరిగి చికిత్సపొంది విశ్రాంతి పొందుచున్న సుధాకర్ భార్య ఓబులమ్మ ను, కాలు విరిగి చికిత్స పొంది విశ్రాంతి



పొందుచున్న ముసలయ్యల నివాసాలకు శ్రీకాంత్ రెడ్డి వెళ్లిపరామర్శించిఆరోగ్యపరిస్థితులనడిగితెలుసుకున్నారు. వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, రెడ్డెయ్య రెడ్డి, రెడ్డిబాబు రెడ్డి,భరత్ కుమార్ రెడ్డి, రెడ్డెయ్య, పెద్ద లక్ష్మయ్య, చిన్న లక్ష్మయ్య,గంగయ్య ,బసయ్య ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజి రాష్ట్రపతి, ఢిల్లీ సీఎం ల ప్రశంసలు అందుకున్న రొట్టం భూపతి ముదిరాజ్



మాజీ రాష్ట్రపతి, ఢిల్లీ సీఎం చేతుల మీదుగా సన్మానం స్వీకరిస్తున్న రోట్టం భూపతి ముదిరాజ్.

**జనసముద్రంన్యూస్, హైదరాబాద్ సిటిజన్, జూన్ 25 :**
మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కొవింద్ మరియు ఢిల్లీ సీఎం రేఖాగుప్తా వారి చేతుల మీదుగా ఢిల్లీ లో మంగళవారం జరిగిన సన్మాన కార్యక్రమం లో సికింద్రాబాద్ నివాసి రొట్టం భూపతి ముదిరాజ్ (కోలి)సన్మానం స్వీకరించారు. ఈ సందర్భంగా రామ్ నాథ్ కోవింద్, రేఖా గుప్తా మాట్లాడుతూ.. ఒక జాతి కోసం దాదాపు 50 సంవత్సరాలు నిర్విరామంగా కృషి చేయడం చాలా చెప్పుకోదగ్గ విషయం అని, ఇండియాలో కోలి సమాజ్ (ముదిరాజ్) ల గురించి వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తూ వారి స్థితి గతులను గురించి తెలుసుకొని వారి ఆర్థిక,సామాజిక మార్పుల గురించి ఎనలేని కృషి చేసిన వ్యక్తి అని ఈ సందర్భంగా రామ్ నాథ్ కోవింద్, రేఖాగుప్తా లు భూపతి ముదిరాజ్ ని కొనియాడారు. ఈ సమావేశంలో పాల్గొన్న అల్ఇండియా కోలి సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రొట్టం భూపతి ముదిరాజ్ మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ మరియు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా లకి కృతజ్ఞతులు తెలియజేస్తున్నాను అని అన్నారు. నా కొన ఊపిరి ఉన్నంత వరకు కోలి సమాజ్ (ముదిరాజ్) ల కోసం పనిచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ కేంద్ర మంత్రులు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ రాష్ట్రాల కోలి సమాజ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# అత్యాధునిక వసతులతో ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం.

**నెల్లూరు, జూన్ 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరు రూరల్ పరిధిలోని ధనలక్ష్మిపురం సమీపంలో అత్యాధునిక వసతులతో ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగిరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్ ఎండి ఏకే అగర్వాల్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎడిఫై ఇంటర్నేషనల్



స్కూల్ ఎండి ఏకే అగర్వాల్ మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్రంలో తమకు 6 ఇంటర్నేషనల్ స్కూళ్లు ఉన్నాయని, నెల్లూరులో కూడా విశాలమైన ప్రాంగణంలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో కూడిన 85వ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. స్కూల్ కరస్పాండెంట్

కే దినేష్ కుమార్‌తో కలిసి చైర్మన్ వెంకట రమణారెడ్డి ప్రారంభించడం అభినందనీయమన్నారు.మా ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్‌లో అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని చెప్పారు.కరస్పాండెంట్ కే దినేష్ కుమార్ మాట్లాడుతూ, ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్ నెల్లూరులో కొత్త ఒరవడి సృష్టిస్తుందన్నారు. మా పాఠశాలలో ఏసి తరగతి గదులు, సిసిటివి,క్రీడా మైదానంతో పాటు ఆధునిక బస్సుల సౌకర్యం కూడా ఉందని తెలిపారు. పాఠశాలలో క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, షటిల్ వంటి ఆటలకు మైదానంలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పిల్లలకు విద్యతోపాటు ఆరోగ్యం కోసం ఆటపాటలతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, కరాటే, కుంగ్ ఫు, ఆకిడో వంటి ఆత్మరక్షణ విద్యలను కూడా అందిస్తామన్నారు. పిల్లల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రవేశాల వివరాల కోసం పాఠశాలను సంప్రదించాలని కోరారు.ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వర్షా అశోక్ రాథోడ్ మాట్లాడుతూ, మీ పిల్లల భవిష్యత్తు తరాల్లో మంచి విద్యకు పునాది మన ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్ అన్నారు. పిల్లల విద్య, క్రమశిక్షణ పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యను అందిస్తారని చెప్పారు. నెల్లూరు రూరల్ పరిధిలో ధనలక్ష్మిపురం వద్ద మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్ అన్ని సౌకర్యాలను అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిరథ మహారథులకు పాఠశాల యాజమాన్యం తరపున ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హార్ట్ స్ట్రోక్ తో మరణించిన నాసరయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మండవ చారిటబుల్ ట్రస్ట్



**జన సముద్రం న్యూస్, జూన్ 25 కారంపూడి : పల్నాడు జిల్లా ప్రతినిధి**
మండల కేంద్రమైన కారంపూడి కి చెందిన ఇరిగి నాసరయ్య వినకొండకు వెళ్లే దారిలో శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తూ తన భార్య ముగ్గురు పిల్లలతో సంతోషంగా జీవనం సాగించేవాడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హార్ట్ స్ట్రోక్ తో మరణించారు. దాంతో తన భార్య కన్నీరు మున్నీరయి తన ముగ్గురు పిల్లలను ఓదార్చి కుటుంబ భారంతో తన కుటుంబాన్ని కష్టంగా ముందుకు సాగిస్తుంది. వారి బంధువులు వారి పక్కనే నివసిస్తుండడంతో వారికి ధైర్యాన్ని నింపుతూ వారి బాధను పంచుకుంటూ ఆత్మ ధైర్యంతో జీవించాలని తెలియజేస్తూ ఉండేవారు ఇదంతా గమనించిన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం నాసరయ్య కుటుంబానికి సహాయపడాలని మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవికి సమాచారం అందించగా ఆయన వెంటనే స్పందించి కారంపూడి చేరుకుని తన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందంతో కలిసి వెళ్లి నాసరయ్య భార్యా పిల్లలను పరామర్శించి ముగ్గురు పిల్లలకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయల చొప్పున ముగ్గురు పిల్లలకు 60 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అలాగే భవిష్యత్ కాలంలో పిల్లలు చదువుకోవడం కోసం మండవ చారిటబుల్ ట్రస్ట్ సహాయం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని మండవ రవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ఐదు రోజులపాటు రొట్టెల పండుగ
- కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి కదిలి వస్తున్న భక్తజనం
- భక్తులతో కళకళలాడుతున్న దర్గా ప్రాంగణం
- 27న గంధ మహోత్సవం
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం
- భక్తులకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు
- విరివిగా మరుగుదొడ్లు ఏర్పాటు
- 6 వేల మందికి పైగా సిబ్బందితో పరిశుభ్రతకు పెద్దపీట
- 7 జోన్లుగా దర్గా ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు
- 1600 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- స్వర్ణాల చెరువులో గజ ఈతగాళ్ళు, బోట్లతో గస్తీ
- సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా
- 12 పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు
- ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ, జెసి, మున్సిపల్ కమిషనర్







**నెల్లూరు, జూన్ 25, జన సముద్రం జిల్లాప్రతినిధి.**

నెల్లూరుమతసామరస్యానికిప్రతీకగాప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధమైంది. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. భక్తజన కోర్కెల తరంగాలతో స్వర్ణాల చెరువు సరికొత్త శోభను సంతరించుకుంది. నేటి నుంచి ఈనెల 30 వరకు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల నుంచి భక్తజనం తరలి రావడంతో దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడుతుంది.

ఈనెల 26వ తేదీ సంధల్ మాల్, 27న గంధ మహోత్సవం, 28న రొట్టెల పండుగ, 29న తహలీల్ ఫాతేహా, 30న ముగింపు వేడుకలతో రొట్టెల పండగ ముగియనుంది. రొట్టెల పండుగకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎస్పీ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్పొరేషన్ నందన్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్నారు.

6000 మంది పారిశుధ్య సిబ్బంది కేటాయింపులి

రొట్టెల పండుగ లో అత్యంత కీలకమైన పారిశుధ్యానికి పెద్ద పీట వేస్తూ దాదాపు 6 వేల మంది సిబ్బందిని మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా కేటాయించారు. దర్గా పరిసర ప్రాంతాల్లో ఎటువంటి చెత్త కాగితం కనపడకుండా వెంటవెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు దర్గా ప్రాంతంలో, పార్కింగ్ ప్రదేశాల్లో మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పార్కింగ్ ప్రదేశంలో మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించారు. భక్తుల సౌకర్యార్థం స్నానపు గదులను, వాటర్ షవర్ లను, మరుగుదొడ్లను అధికంగా ఏర్పాటు చేశారు. ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్ నందన్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

భక్తుల భద్రతే మాకు ముఖ్యం అంటున్న పోలీస్ శాఖ

లక్షలాది భక్తులు విచ్చేసే రొట్టెల పండుగలో భద్రతకు ప్రాధాన్యతనిచ్చి పోలీస్ శాఖ జిల్లా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసింది. పక్క జిల్లాల నుంచి సిబ్బందిని డిప్యూట్ చేసుకొని, సీసీ, డ్రోన్ కెమెరాల డేగ కళ్ళతో అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే నెల్లూరు నగరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. 1600 పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించారు. దర్గా ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాల్లో సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దర్గా ప్రాంతమంతా పోలీస్ కనుసన్నల్లో ఉండే ఏర్పాటు చేశారు.

విద్యుత్ అంతరాయం లేకుండా పది ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లు

బారాషహీద్ దర్గా పరిసర ప్రాంతాలు దేదీప్యమానంగా వెలుగొందేందుకు నిరంతర విద్యుత్తును అందిస్తామని, ఇందుకుగాను 10 ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశామని ఎస్ ఈ రాఘవేంద్రన్ తెలిపారు. సిబ్బందితో షిఫ్ట్ ల వారీగా నిరంతరం అప్రమత్తంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే దర్గా ప్రాంతంలో ఏర్పాటుచేసిన షాపుల వారు తప్పనిసరిగా విద్యుత్ ఎర్త్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

45 మంది గజ ఈతగాళ్ళతో నిరంతరం గస్తీలి

భక్తులు పుణ్య స్నానమాచరించే స్వర్ణాల చెరువు లో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా మత్స్యశాఖ అన్ని చర్యలు తీసుకుంది. 15 బోట్లతో షిఫ్ట్ కు 15 మంది చొప్పున గజ ఈతగాళ్ళ తో 3 షిఫ్టుల్లో మొత్తం 45 మందిని నియమించారు. భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా మత్స్యశాఖ జేడీ చాంద్ భాషా ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాటు చేశారు.

అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ

జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రకాశం, బాపట్ల, పల్నాడు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల నుంచి 125 మంది అగ్నిమాపక సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. నాలుగు అగ్నిమాపక యంత్రాలు, రెండు రెస్క్యూ బోటులు, ఒక మిస్ట్ బుల్లెట్, ప్రత్యేక టీమ్ తో 40 మంటలను ఆర్పే మిషన్లను ఏర్పాటు చేశారు. ఘాట్ వద్ద ఎప్పటికప్పుడు నీటిని శుభ్రపరిచేందుకు 10 క్లీనింగ్ పంప్స్ ను ఏర్పాటు చేశారు.

వైద్య సాయం అంతా ఉచితం అంటున్న వైద్య ఆరోగ్య శాఖలి

జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ విభాగం నుండి మెడికల్ క్యాంపు, ప్రవేటు మెడికల్ క్యాంపులు, అంబులెన్సు లను సిద్ధం చేశారు. ఇందులో డాక్టర్లతో పాటు వైద్య సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటారు.

విస్తృత ప్రచారానికి సమాచార శాఖ సిద్ధం

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రొట్టెల పండుగ విశేషాలను ఫోటోలు, వీడియోలు, వార్త కథనాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు పి ఆర్ టీములు సిద్ధమయ్యాయి. అదేవిధంగా దర్గా ప్రాంతం, ఇతర పార్కింగ్ ప్రదేశాల్లో పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేసి భక్తులకు వివిధ రకాల సమాచారాన్ని అందించేందుకు ఏర్పాటు చేశారు. మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల కోసం ప్రత్యేకంగా మీడియా పాయింట్ ను ఏర్పాటు చేశారు.

# చలో సోమశిల విజయవంతం.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.



**నెల్లూరు, జూన్ 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన ధ్యేయంగా, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిఆధ్వర్యంలో జరిగిన చలో సోమశిల కార్యక్రమం విజయవంతం అయింది.

ఈ కార్యక్రమానికి,వైసీపీ నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై.. సోమశిల ప్రాజెక్టు ను సందర్శించారు

సోమశిల ప్రాజెక్ట దుస్థితి పట్ల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా సోమశిల ప్రాజెక్టును గాలికొదిలేసిందన్నారు.

ప్రాజెక్ట్ఫూర్తిగా దెబ్బతిని అద్వాన్న స్థితిలోకి మారినా ప్రభుత్వం లో చలనం,లేకుండా పోయిందన్నారు.

ఈ ప్రాంత రైతాంగ సమస్యల పట్ల,ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు.

మరో పక్క రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని, చంద్రబాబు నాయుడు, తెలంగాణకి దాసోహం అయ్యి,ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని తెలిపారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు నాయుడు తన స్వార్ధ రాజకీయాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు.

చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతాడని అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని.. బేసిగ్గగా.. తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జి. కె వీధిమండలం కట్టు వీధి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 25**



అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గ జీకే వీధి మండలం రింతాడ పంచాయతీ ఈ కట్టువీధి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ స్కీమ్ ద్వారా ప్రతి రైతుకు సిల్వర్ హోక్ మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాష్ట్ర కార్యదర్శి ఎం వి వి ప్రసాద్ మరియు మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీవో సిహెచ్ ప్రసాద్, కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ముట్టడం నూకరాజు, మండల క్లస్టర్ ఇంచార్జ్ వడేలు పాండురాజు, జనసేన మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, మాజీ మండల అధ్యక్షులు బేర సత్యనారాయణ ఎం వి వి ఎస్ఎన్ ప్రసాద్,గెమ్మెల సత్యనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ నూకరత్నం, త్రిమూర్తులు వి. సత్యనారాయణ గ్రామ పెద్దలు మర్రి కామేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

# పోలీసు శాఖకు స్పెషల్ బ్రాంచ్ కళ్ళు, చెవులు

## - జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 25:-**

అన్నమయ్య జిల్లా నూతన స్పెషల్ బ్రాంచ్ (ఎస్బి) సీఐగా శ్రీ యు. సదాశివయ్య నేడు బాధ్యతలు స్వీకరించి, జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్‌బీ పాత్ర చాలా కీలకమన్నారు.

అసాంఘిక శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, పక్కా ముందస్తు సమాచారంతో నేరాలను అరికట్టాలని నూతన సీఐని ఆదేశించారు.

అంకితభావంతో పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ఎస్పీ గారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# వరి సాగులో రసాయనాలకి చెక్ :

## ఘనజీవామృతం వాడకం పై క్షేత్ర స్థాయి శిక్షణ

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూన్25**



చింతలపూడి మండలం ఎండపల్లి గ్రామంలోని జ్. పుల్లారావు బయో రిసోర్స్ సెంటర్ నందు గురువారం ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రైతులకు క్షేత్రస్థాయి శిక్షణ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ అధికారి మినుమాధుర్య పర్యవేక్షణలో వరి పంటలో నాటు వేయడానికి ముందుగా దమ్ములో వేసేందుకు 200 కేజీల ఘనజీవామృతాన్ని తయారు చేశారు. ఘనజీవామృతం వాడకం వల్ల నేలలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది, భూసారం పెరుగుతుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గించవచ్చని అధికారులు రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఫార్మర్ ట్రైనర్ గుత్తి శ్రీనివాస వర్మతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# గోపవరం గ్రామంలో ఓటర్ నమోదు కార్యక్రమం



**జిల్లా ఇంచార్జి, జన సముద్రం న్యూస్.తేదిజూన్ 25**

అల్లూరి జిల్లా, పాడేరు నియోజకవర్గం, కొయ్యూరు మండలం, చిట్టెంపాడు పంచాయతీ పరిధిలోని గోపవరం గ్రామంలో గురువారం ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ రింకు పాల్గొని ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో చిట్టెంపాడు పంచాయతీ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కూడా సత్తిబాబు పాల్గొని గ్రామ ప్రజలకు ఓటరు నమోదు ప్రాముఖ్యతను,అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. తెలియజేశారు. అలాగే మాజీ సర్పంచ్ పాడి దారబాబు, డౌనూరు పంచాయతీకి చెందిన టీడీపీ కార్యకర్త రీమల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే 2027 పరేడ్‌కు బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ

## పాఠశాల నుంచి నలుగురు విద్యార్థుల ఎంపిక



**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జూన్ 25**

కడప జిల్లా కాజీపేటలోని బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలకు గర్వకారణమైన ఘనత దక్కింది. 2027 జనవరి 26న న్యూఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ( రిపబ్లిక్ డే) పరేడ్‌లో పాల్గొనడానికి పాఠశాల ఎన్సీసీ విభాగానికి చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. కడప జిల్లాలో ఒకే పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక పరేడ్‌కు ఎంపిక కావడం విశేషం.

పాఠశాలకు 2025లో ఎన్సీసీ విభాగం, ప్రారంభ దశలోనే జాతీయ స్థాయి పరేడ్‌కు నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, క్రమశిక్షణ ఎన్సీసీ శిక్షణ ఫలితంగానే ఈ విజయం సాధ్యమైంది. ఈ ఘనత సాధించిన విద్యార్థులను అభినందిస్తున్నాను అని అన్నారు. డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఎన్సీసీ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అని తెలిపారు.

ప్రిన్సిపాల్ శ్వేత మాట్లాడుతూ,రిపబ్లిక్ డే పరేడ్‌కు మా పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆశిస్తున్నాముఅని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న మానవత

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 25**

శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి (మధురై అరవింద కంటి ఆసుపత్రి శాఖ) వారి ఆధ్వర్యంలోఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న లక్కిరెడ్డిపల్లి మానవతా సంస్థ ఈ కార్యక్రమాన్ని - నలందా హైస్కూల్.

తేదీ - 28.06.2026 (ఆదివారం) సమయం - 8.00 గంటల నుండి 1.00 గంట వరకు.

నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు

ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరము ను లక్కిరెడ్డిపల్లె పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని వినమ్రంగా తెలియజేస్తున్నాము. అని వారు తెలిపారు ఇక్కడికి వచ్చేటటువంటి వారు ఆధార్ కార్డు మరియు సెల్ ఫోన్ తీసుకురావాలని తెలియజేశారు

శాంతిజీవనం
మానవత
Reg.No 402/2004



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం,జూన్ 26,2026

# వాహనాల తనిఖీలు నిర్వహించిన అదనపు ఎస్సై జయలక్ష్మి



**మొగల్తూరు జూన్ 25 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

ప్రజల భద్రత దృష్ట్యా మొగల్తూరు పోలిస్టేషన్ సమీపంలో అదనపు ఎస్సై జయలక్ష్మి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్ వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని అదనపు ఎస్సై జయలక్ష్మి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాంపురంలో గ్రామసభ
## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాయకర్





**నరసాపురం జూన్ 25 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుండి వివిధ సమస్యలు, వినతులు మరియు అభివృద్ధి పనులకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత సమర్థవంతంగా పనిచేయగలమని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మరియు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# అర్ధవీడులో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన
## ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి: కె.పి. నాగార్జున రెడ్డి



**అర్ధవీడు, జూన్ 25 (జన సముద్రం న్యూస్)**

అర్ధవీడు గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కె.పి. నాగార్జున రెడ్డి గురువారం పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా కొనసాగాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు నన్నెబోయిన రవికుమార్, మండల కన్వీనర్ ఏరువ రంగా రెడ్డి, వైస్ ఎంపీపీ చందా సుబ్బారెడ్డి, అర్ధవీడు మాజీ సర్పంచ్ మునగాల వసంత, జిల్లా మైనారిటీ విభాగ నాయకుడు రబ్బానీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు షూకుర్‌తో పాటు జిలాని, ఖాసీం ఖాన్, అహద్, అల్లాబకాస్, బాంబే వలి, దానమయ్య, మౌలాలి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన
## మార్కెట్ యార్డ్ బోర్డ్ డైరెక్టర్, 107 బూత్ ఇంచార్జ్ డొల్లా రత్నంరాజు వెల్లడి



**మొగల్తూరు జూన్ 25 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు మొగల్తూరు మండలం పడమటి పాలెం గ్రామంలో ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా సర్వే సంబంధిత అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ సర్వే నిర్వహణ పనులను కూటమి నాయకులు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, మామిడిశెట్టి సత్యనారాయణ మార్కెట్ యార్డ్ బోర్డ్ డైరెక్టర్ డొల్లా రత్నం రాజు తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు గ్రామ విఆర్ఓ సిహెచ్ వెంకటలక్ష్మి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కట్టారాజు ను పరామర్శించిన ఎంపీ,ఎమ్మెల్యే



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 25**

విజయపురిసౌత్: స్థానిక టీడీపీ నాయకుడు కట్టా రాజు తీవ్ర అనారోగ్యం తో బాధపడుతుండటం తో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం రాత్రి ఆయనను పరామర్శించారు. కట్టారాజు ఇంటికి వెళ్లి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్,మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, బొల్లా వెంకటేశ్వర్లు,గుండాల శ్రీను,సుధాకర్ రెడ్డి,చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు,బసివిరెడ్డి,ఘంటా ధనుంజయరావు, బొబ్బిలి చంద్రశేఖర్,అప్పలరాజు వస్తుపురి శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు

# వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవములు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం. ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.25.**

గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురంలో వేంచేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు ది.24.06.26 నుండి ది.29.06.26 వరకుఅత్యంతవైభవోపేతముగానిర్వహించబడుచున్న వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవములలో భాగంగా ఈరోజు ఉదయం కుంభారాధన ద్వార తోరణ పూజ ధ్వజారోహణ కార్యక్రమములు వేదమంత్రోచరణల ద్వారా షణ్ముఖ ద్వారక శ్రీనివాస్ ఆచార్యులు నిర్వహించడం జరిగినది అగ్ని ప్రతిష్ట యాగశాల ప్రవేశం కార్యక్రమంలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా గరుడపటమును ధ్వజస్తంభమునకు ఎగరవేయడం జరిగినది సంతాన ప్రాప్తి కొరకు ఎదురుచూస్తున్న దంపతులకు గరుడ మద్ద



ప్రసాదమును అందజేయబడినదని ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు ధర్మకర్తలు మండల చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ మరియు ఆలయ అర్చక స్వామి వేదాంత అప్పలచార్యులు తెలియజేసినారు.

సాయంత్రం హోమాధి కార్యక్రమంలో మరియు



బలిహరణ భేరీతాళం పూజ నిర్వహించడం జరిగినదని ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల సభ్యులు నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, చందు శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, సాంబశివరావు, వేదాంతం కృష్ణవేణి మరియు ఆండాళ్ గోష్టి సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గోశాలల నిర్వహణపై శిక్షణ.
## శాస్త్రీయ పద్ధతుల్లో గోసంరక్షణకు ప్రాధాన్యత.

**జన సముద్ర న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 25**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఆదర్శ గోశాలల నిర్వహణలో శాస్త్రీయ మరియు సాంప్రదాయ పద్ధతులను సమన్వయం చేస్తూ, గోవుల సంరక్షణను మరింత సమర్థవంతంగా చేపట్టే లక్ష్యంతో దేవదాయ శాఖ మరియు రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ ఎస్ ఐ టి ఏ సంయుక్తంగా మూడు రోజులప్రత్యేకశిక్షణా తరగతులను ప్రారంభించాయి. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ ఆనంద నిలయ కళ్యాణ మండపంలో గురువారం తొలిరోజు ఈ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.

ఎన్ ముక్తేశ్వర రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

జూన్ 25 నుండి 27 వరకు ఈ శిక్షణ కొనసాగుతుంది. రాష్ట్రంలోని ఎంపిక చేసిన 26 ప్రముఖ ఆలయాల నుండి గోశాలల పర్యవేక్షకులు, గోపాలకులు, క్లర్కులు మరియు సూపరింటెండెంట్లు ఈ శిక్షణలో పాల్గొని, ఉత్తమ నిర్వహణ పద్ధతులపై అవగాహన పెంచుకుంటున్నారు.ఈ సందర్భంగా



దేవస్థానం ఈవో వి. త్రినాధరావు మాట్లాడుతూ... గోశాలల నిర్వహణలో దేవాలయ సిబ్బందికి అధునాతన పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను అందించడం ద్వారా గోవులను మరింత ఆరోగ్యంగా, శాస్త్రీయ పద్ధతుల్లో పెంచడానికి ఈ శిక్షణ ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమం ప్రారంభంలో గోశాల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శక పుస్తకాలను అధికారులు ఆవిష్కరించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ ఎస్ ఐ టి ఏ డైరెక్టర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎన్. ముక్తేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణలో భాగంగా పలువురు నిపుణులు పశుగ్రాసం తయారీ, వ్యాధుల నివారణ, పంచగవ్య ఉత్పత్తుల తయారీ మరియు గోశాలల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే మార్గాలపై సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్,ఎమ్ వి ఎస్ ఎస్ విష్ణు ప్రసాద్ డిప్యూటీ డైరెక్టర్ రిటైర్డ్ జాయింట్ కమిషనర్, దేవాదాయ శాఖ ఎన్. ముక్తేశ్వర రావు ,జాయింట్ డైరెక్టర్ రిటైర్డ్, పశుసంవర్ధక శాఖ డాక్టర్ జి. విజయ కుమార శర్మ ,సహాయ ఆచార్యులు, శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం డాక్టర్ కె. శివ సాగర్ రెడ్డి పశు వైద్య సహాయ శస్త్రవైద్యుడు డాక్టర్ సి. హెచ్. గౌతమ్ వర్మ పాల్గొన్నారు. శిక్షణకు హాజరైన సిబ్బంది కోసం ద్వారకా తిరుమల దేవస్థానం వారు వసతి మరియు భోజన సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ దేవాలయాల నుండి వచ్చిన సిబ్బంది ఈ మూడు రోజుల శిక్షణ ద్వారా గోశాల నిర్వహణలో తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోనున్నారు.





# కారంపూడి ప్రసన్నాంజనేయ స్వామివారి సేవలో
## జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, జూన్ 25;**

కారంపూడి మండల పరిధిలోని వేపకంపల్లి గ్రామంలో కొలువుదీరిన ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో ఆయనముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటి సభ్యులు, వేదపండితులు ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో ఘన స్వాగతంపలికారు. అనంతరం ధ్వజస్థంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారికి ఆకుపూజతో తరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మునుగోటి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, చప్పిడి రాము పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్యాలపల్లి నుంచి అప్పనపల్లి కి గజమాలయాత్ర
## యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్ కొత్తూరు రామరాజు శెట్టిబలిజ సంఘస్తులు

**మొగల్తూరు జూన్ 25 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

అప్పనపల్లిలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికిసమర్పించేందుకు మొగల్తూరు మండలంలోని ముత్యాలపల్లి గ్రామం నుండి అప్పనపల్లి వరకు గజమాలను తీసుకెళ్తున్న భక్తుల బైక్ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. నాయకర్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, సుభిక్షం, శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ప్రార్థించారు.

భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసం, భక్తి భావం సమాజానికి



ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,జనసేన,టిడిపి, బిజేపి పార్టీ నాయకులు,



కార్యకర్తలు, భక్తులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో శెట్టిబలిజ సంగస్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రావ్ భవనాల సాధనలో నవులూరి, డేగల కృషి
## భూ కేటాయింపునకు అధికారుల ఆదేశాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూన్ 25 ;**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ భవన్ల నిర్మాణానికి గాను ఒక ఎకరం (Ac. 1.00 సెంట్లు) ప్రభుత్వ భూమిని కేటాయించాలని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి మరియు అమరావతి పార్టీ వ్యవస్థాపకులు డేగల సైద రాజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారు చేసిన ఈ వినతిపత్రం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. లావణ్య వేణి వెంటనే స్పందించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఈ భవనాల నిర్మాణం కోసం భూమిని కేటాయించే అంశాన్ని 'ప్రభుత్వ భూ కేటాయింపు విధానం' (జీ.ఓ. ఎమ్ ఎస్. No.



**నవులూరి శివారెడ్డి,**
**అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.**

571) ప్రకారం పరిశీలించి, తగిన తదుపరి చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కు జూన్ 16, 2026 తేదీన ఆమె అధికారిక లేఖ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. దళిత మహనీయుల భవనాల సాధన కోసం



**దేగల సైద రాజు,**
**అమరావతి పార్టీ వ్యవస్థాపకులు.**

నవులూరి శివారెడ్డి, దేగల సైద రాజు పట్టుదలతో తీసుకున్న ఈ చొరవతో భూ కేటాయింపు ప్రక్రియకు ఒక అడుగు ముందుకు పడింది.

# యర్రబాలెంలో ద్విచక్రవాహనం చోరీ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూన్ 25;**
ద్విచక్ర వాహనం చోరీ కి గురైన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... యర్రబాలెం గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ళ చిన్న యల్లమంద కు చెందిన హీరోహోండా స్ప్లెండర్ బైకును రోజులాగే తన ఇంటి ముందు పార్క్ చేయగా మరుసటి రోజు ఉదయానికి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించటం జరిగింది. దీంతో యల్లమంద వెల్దుర్తి లోని పోలీస్ స్టేషన్లో కేసు పెట్టగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేడు వెల్దుర్తి లో జరుగనున్న ప్రజాదర్బార్

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జూన్ 25;**
నేడు అనగా శుక్రవారం ( 26.06.2026 )ఉదయం 10 గంటలకు వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్జరుగును.
కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో కోరడమైనది.



జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు

# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కేశవరెడ్డి






**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 25;**
మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడి కాలనీ నందు దాసరి రాజేంద్ర కుమార్ తల్లి ప్రథమ వర్ధంతి గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం టిడిపి నాయకులు యెనుముల కేశవరెడ్డి పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ పనులు పరుగులు పెట్టాలి..!

## పోడు భూములకు పరిష్కారం చూపండి..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 25**
జల్ జీవన్ మిషన్ పనులను పరుగులు పెట్టాలని NCC ప్రతినిధులను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆదేశించారు. బుధవారం స్థానిక రివర్ వ్యూ పాయింట్ గెస్ట్ హౌస్ నందు జల్జీవన్ మిషన్ ప్రతినిధులు, ఫారెస్ట్, టూరిజం అధికారులతో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి సమీక్షించారు. ముందుగా మేకల గొంది వద్ద రూ. 1200 కోట్లతో నిర్మిస్తున్న జలజీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ పనులను పరిశీలించారు. అనంతరం రూ.25 కోట్లతో నిర్మిస్తున్న బుద్దిస్ట్ ఎక్సపిరియన్స్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పనులను పూర్తిచేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కోరారు. మట్టి పనుల్లో ఏమైనా అవాంతరాలు ఉంటే.., తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు.

**పోడు భూములకు పరిష్కారం చూపండి ..!**
ఐదు దశాబ్దాలుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు న్యాయం చేయాలంటే, భూమి హక్కులను కల్పించాలని ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి అటవీశాఖ అధికారులను కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజనులు సమర్పించిన అర్జీలను పరిశీలించి, అధికారులు వాటిని పరిష్కరించాలని చెప్పారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్, ఆర్డబ్ల్యూ ఎస్ ఈ చంద్రశేఖర్, డీఎఫ్ కృష్ణ ప్రియ,మార్కాపురం వైల్డ్ లైఫ్ డిఎఫ్ఓ రవూఫ్,నాగార్జున కన్ స్ట్రక్షన్ లిమిటెడ్ జీఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విలీన ప్రక్రియను వెంటనే ప్రారంభించి అపాయింటెడ్ డే ప్రకటించాలి

- బి డబ్ల్యు యు రాష్ట్ర చైర్మన్వైస్ నోట్
- ఆర్టీసీ విలీన ప్రక్రియను వెంటనే ప్రారంభించి అపాయింటెడ్ డే ప్రకటించాలి
- బి డబ్ల్యు యు రాష్ట్ర చైర్మన్ సిహెచ్ సంపత్ ముదిరాజ్ జి కుమార్ రాష్ట్ర కార్యదర్శి ఆమర నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతున్నది



**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 25 జూన్**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ టి ఆర్ పి అనుబంధ కార్మిక సంఘం బహుజన వర్కర్స్ యూనియన్ బి డబ్ల్యు యు , గౌరవ ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న గారి నాయకత్వంలో, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ ను సంపూర్ణ ఉద్యోగ భద్రతతో ప్రభుత్వంలో విలీనం చేయాలనే లక్ష్యంతో నిరంతరం పోరాటం కొనసాగిస్తోంది. బి డబ్ల్యు యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ గారు మరియు అధ్యక్షులు సాజిద్ మహమ్మద్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ దుర్గేష్ కోశాధికారి మరియు రాష్ట్ర కమిటీ మరియు శ్రేయోభిలాషులు వి శంకర్ రామ్ లక్ష్మణ్ జి చంద్రమౌళి డిపో సెక్యూరిటీ ఎస్ సదయ్య మహమ్మద్ రషీద్

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# మాదకద్రవ్యాలతో మరణ శాసనాలు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.25.**
మాదకద్రవ్యాలతో మరణ శాసనాలు రాసుకోవచ్చని ఎస్ఐ ఎన్వీవీ సత్యనారాయణ అన్నారు.
అంతర్జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవ సందర్భంరంగా గురువారం గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎంఅండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ స్కూలులోని ఈగల్ క్లబ్ ద్వారా విద్యార్థి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మాదకద్రవ్య వినియోగం మరియు అక్రమ రవాణాల కారణంగా



వ్యక్తిగతంగా శారీరక మానసిక ఆరోగ్యాలు దెబ్బతింటాయన్నారు. అంతే కాకుండా విద్యార్థులు, యువకులకు ఉండాల్సిన ఉన్నత విద్య మరియు ఉన్నత ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిగత, సామాజిక సంబంధాలను నాశనం చేస్తాయని వివరించారు. విద్యార్థి దశలో మంచి స్నేహితులను ఏర్పరుచుకుని, చెడు ప్రభావాలకు లోను కాకుండా విద్యా నైపుణ్యాలను పెంచుకుని వ్యక్తిత్వ వికాసంపై దృష్టి కేంద్రీకరించాలని హితవు చెప్పారు.
ఈ కార్యక్రమంలో 8, 9 తరగతుల విద్యార్థులు , ప్రిన్సిపాల్ వి. ఎ.కుంజుమోన్ , వైస్ ప్రిన్సిపాల్ జి.ఏం.సత్యబాబు , డైరెక్టర్ ఎన్.శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న దేవాలయ భూమి ఆక్రమణ.

## మాజీ హోం మంత్రి తానేటి వనిత నిరసన వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్.

**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
మాజీ హోం మంత్రి తానేటి వనిత వైఎస్ఆర్సిపి మండల గ్రామ పార్టీ నాయకులతో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు దత్తత దేవాలయమైన సంతానం వేణుగోపాల స్వామి వారి ఆలయం లక్ష్మీపురం వద్ద కబ్జా కు గురైన స్థలాన్ని పరిశీలించారు.

**ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...**
ఆర్.ఎస్.ఆర్ దాఖలా సర్వే నంబర్ 38/1 లోనీ భూమి 1997 దేవస్థానం అధీనంలో ఉండి , స్వామివారికి తులసీ తోట పెంపకం జరిగేదని, 130 ఏళ్ల క్రితం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పూరీ మఠాధిపతులు మంత్రరత్నం అమ్మాజీ నిర్మించి విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలు జరుపగా కాలక్రమేణ శిధిలమై పోగా , 1997 నుండి చిన్న వెంకన్న దత్తత దేవాలయంగా ఉన్నదని, 38/1 లో



స్వామి వారి భూమిని కొందరు కమ్మవారి సేవా సంఘం పేరుతో కబ్జా చేశారని , అందుకు సంబంధించి ఆన్లైన్ రికార్డ్స్ లో కూడా మార్పులు చేయించినట్లు ఆమె తెలిపారు. రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు ఆన్లైన్లో ఏ డాక్యుమెంట్స్ ఆధారంగా మార్చారని, దేవస్థానం ఈ విషయంలో వెంటనే స్పందించి స్వామి వారి భూమిని కాపాడాలని అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్



చేశారు. ఈ అక్రమణ ఘటన పై అధికారుల నుండి ఎటువంటి స్పందన వస్తుందోనని వేచి చూడాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నేతలు బొండాడ వెంకన్న బాబు పెద్దిరెడ్డి జ్యోతి, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, యేసు బాబు, చిలుకూరి చంద్రం, అన్సారీ భాష, వాసు బాబు, వంశీ, శ్రీను, ప్రసాదు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట నియోజకవర్గంలో ముమ్మరంగా సాగుతున్న 'ఎస్.ఐ.ఆర్' పరిశీలన: శ్రేణులకు చమర్తి జగన్ మోహన్ రాజు దిశానిర్దేశం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 25:**
రాజంపేట నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (S.I.R) ప్రక్రియను మరింత పటిష్టం చేసే దిశగా తెలుగుదేశం పార్టీ ముమ్మర చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ శ్రీ భీమినేని చిట్టిబాబు తో కలిసి గురువారం సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న



ఎస్.ఐ.ఆర్ విధానాన్ని పరిశీలించిన అనంతరం, వారు ఆయా మండలాల అధ్యక్షులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జీలతో ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించారు.
ఎన్నికల నిర్వహణలో ఓటర్ల జాబితా సవరణ అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయి నాయకులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకులకు దిశానిర్దేశం చేశారు.
ఈ పర్యటనలో చమర్తి జగన్ మోహన్ రాజు గారు మాట్లాడుతూ..
ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం నిర్వహణలో పార్టీ శ్రేణులు ఎలాంటి అలసత్వాన్ని వహించరాదని స్పష్టం చేశారు. ప్రతి ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. ముఖ్యంగా బూత్ స్థాయిలో పార్టీ బలానికి పునాది అయిన ప్రతి 'బూత్ లెవెల్ ఏజెంట్' (BLA) ఈ ప్రక్రియలో తప్పనిసరిగా, చురుగ్గా పాల్గొనాలని ఆయన ఆదేశించారు. క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు నిరంతరం బూత్ స్థాయి ఏజెంట్లను సమన్వయం చేసుకుంటూ.. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి ఎంపీటీసీ సుంకేసుల భాష టిడిపి నాయకులు మౌలాలి, ముని శంకర్ ,చంద్రపాల్ సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గోపాల్పూర్‌లో ఉచిత ఎల్ఎస్డీ టీకాల శిబిరం

## రైతులు పశువులకు టీకాలు వేయించాలి: వైద్యాధికారి

**ఎల్కతుర్తి జూన్ 25,(జనసముద్రం)**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలోని సబ్ సెంటర్లో గురువారం (జూన్ 25) పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత ముద్ద వ్యాధి (ఎల్ ఎస్ డి) నిరోధక టీకాల శిబిరం నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి కె. లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ పి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలోని పాడి పశువులకు ఉచితంగా ఎల్ఎస్డీ నిరోధక టీకాలు వేస్తున్నామని తెలిపారు.టీకాలు వేసిన అనంతరం వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి, ప్రతి



పశువుకు సంబంధించి డిజిటల్ రికార్డులను రూపొందిస్తున్నట్లు చెప్పారు.ముద్ద వ్యాధి సోకకుండా రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు.ప్రభుత్వం పశు సంపద సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల ఆర్థికాభివృద్ధిలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.టీకాల ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టి పశువుల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు.సర్పంచ్ కె. లక్ష్మి మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు టీకాలు వేయించాలని కోరారు.పశుసంపద ఆరోగ్యంగా ఉంటే రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వీఎల్వో సతీష్, జేఈవో రజిత, రాకేష్ రెడ్డి, ఎల్ఎస్ఏలు, గోపాలమిత్రలు, రైతు సోదరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.శిబిరంలో పెద్ద సంఖ్యలో పశువులకు టీకాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు.

# ప్రముఖ శాస్త్రవేత్త రక్షణ రంగంలో విశిష్ట సేవలందించిన గడ్డమనుగు చంద్రమౌళి గారికి పద్మశ్రీ సత్కారం లభించడం పట్ల శుభాకాంక్షలు తెలియజేసిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.

**జనసముద్రం న్యూస్ జూన్ 25 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**
భారతరక్షణ రంగంలో రంగంలో విశిష్ట సేవలందించినగడ్డమనుగు చంద్రమౌళి ప్రముఖ శాస్త్రవేత్త. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా మధిర ప్రాంతానికి చెందిన ఆయన, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (ఙ=ఙూ)లో అనేక సంవత్సరాలు సేవలందించారు. ముఖ్యంగా భారతదేశ ప్రతిష్ఠాత్మక ఆకాశ్ క్షిపణి (ూఘింష్ర వీఱంంఱశ్రీవ) రూపకల్పన మరియు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ఆయన పరిశోధనలు దేశ రక్షణ సామర్థ్యాల పెంపుదలకు విశేషంగా దోహదపడ్డాయి. శాస్త్ర సాంకేతిక రంగంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించ డం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ గడ్డం మణుగు చంద్రమౌళి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావరఝుల. రవికుమార్ తెలిపారు. నిరంతర శ్రమ, అంకితభావం మరియు దేశభక్తికి గడ్డమనుగు చంద్రమౌళి గారు ఆదర్శప్రాయ వ్యక్తిత్వంగా నిలిచార ని యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకం. భారత రక్షణ రంగంలో ఆయన సేవలు చిరస్మరణీయమైన వని, నేటియువత చంద్రమౌళి గారిని ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో పాల్గొనాలని ప్రజలు కోరుతున్నారు.



## భద్రాచలం శ్రీరాముని సన్నిధిలో తన చిన్న కుమారునికి నూతన ధోవతి ధరింపచేసిన గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్





**జనసముద్రం న్యూస్ జూన్ 25**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

గురువారం నాడు స్వామివారి దర్శనానికి వచ్చిన అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా మరియు అర్చక స్వాములు ఘనంగా స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు జరిపి గర్భగుడిలో పూజలు నిర్వహించిన అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి పట్టు వస్త్రాలను అందించి స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థ ప్రసాదాలు అందించారు.

అనంతరం చిత్రకూట మండపంలో కుటుంబ సభ్యులతో కలిసి తన చిన్న కుమారునికి అర్చక స్వాములతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన (ధోవతి) పంచలు ధరింపజేశారు.

అర్చకులు శుభాశీస్సులు అందించారు.



ఈ కార్యక్రమంలో కళ్యాణ్, రాంబాబు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25, 2026:**

ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తూ, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది నిధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక్ నగర్ ఆర్‌యూబీ నిర్మాణంపై ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి





**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 25**

మల్కాజిగిరి నియోజకవర్గంలోని వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన ఆర్‌యూబీ (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణంపై స్థానిక కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌యూబీ నిర్మాణం కోసం అధికారులు మార్కింగ్ చేపట్టడంతో పలువురు తమ ఇళ్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌యూబీ నిర్మాణం అమలైతే ఇప్పటికే ఇరుకుగా ఉన్న కాలనీ రోడ్లు మరింత ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని స్థానికులు తెలిపారు. అలాగే గోడల నిర్మాణం కారణంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు సైతం కాలనీలోకి ప్రవేశించలేని పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సమస్యను కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ను కలిసి సమస్యను వివరించేలా బాధితులకు అవకాశం కల్పించారు.

కాలనీవాసుల సమస్యలను శ్రద్ధగా విన్న ఎంపీ ఈటల రాజేందర్ వెంటనే స్పందించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత డీజీఎం అధికారులతో చర్చించి ప్రజలకు అనుకూలంగా పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహేశ్వరి, వీరేశం, సుధాకర్, శ్రీనివాస గుప్తా, శ్రీధర్ బాబు, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సీఐ పులి రమేష్

**ఎల్కతుర్తి జూన్ 25,(జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. యువత, ముఖ్యంగా విద్యార్థులను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడప లావణ్య శేషు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల అలవాటు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటికి అలవాటు పడకూడదని హెచ్చరించారు. ఎస్సై




నర్సింహరావు మాట్లాడుతూ జూన్ 15 నుంచి పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్తున్నారా, వారి స్నేహితుల వర్గం ఎలా ఉందో నిత్యం గమనించాలని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు బస్టాండ్ సర్కిల్ ప్రాంతంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ



రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

విద్యార్థులనుమత్తుపదార్థాల బారిన పడనివ్వబోమని, వారి భవిష్యత్తును కాపాడేందుకు కృషి చేస్తామని తల్లిదండ్రుల నుంచి ప్రతిజ్ఞ పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, అన్ని పాఠశాలల విద్యార్థులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్య క్షేత్రం భద్రాద్రిలో ప్రారంభమైన ఇంటింటి ఓటర్ల సర్వే



**జన సముద్రం న్యూస్ జూన్ 25**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

పారదర్శక ఓటర్ జాబితా కోసం ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో సంబంధిత ఓటర్లు బి ఎల్ ఓ లు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలలో పూర్తిస్థాయి వివరాలు పొందుపరిచి తిరిగి బిఎల్ఓ లకు అందించి దానికి సంబంధించిన రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మరియు భద్రాచలం నియోజకవర్గం ఈ ఆర్ ఓ మృనాల్ శ్రేష్ఠ సంబంధిత ఓటర్లకు సూచించారు.

గురువారం నాడు భద్రాచలం పట్టణంలోని అయ్యప్ప కాలనీలోని 158 వ పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్లకు ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు అందించి ఓటర్లకు సూచనలు, సలహాలు ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఈరోజు నుండి ప్రారంభమైనందున బి ఎల్ ఓ మరియు బిఎల్ఏలు వారి పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు అందించినప్పుడు తప్పనిసరిగా సంబంధిత ఇంటి యజమాని కుటుంబ సభ్యుల వివరాలు మరియు అర్హులైన వారికి ఓటర్ నమోదు చేయించాలని అన్నారు. ఎన్యుమరేషన్ ఫారం పూరించేటప్పుడు ఓటర్లు తప్పనిసరిగా ఓటర్ ఐడి కార్డ్, ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తెలిసి ఉండాలని, బిఎల్వోలు అవసరమైతే అడిగే పత్రాలు జనన ధ్రువీకరణ పత్రం, చదువుకున్న వారు పదవ తరగతి మెమో, పాస్పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, విద్యుత్ బిల్లు లేదా గ్యాస్ బిల్లు, బ్యాంకు పాస్బుక్, ఇంటి లేదా భూమి పత్రాలు, ప్రభుత్వ ఉద్యోగి ఐడి లేదా పెన్షన్ పేమెంట్ ఆర్డర్ అందించి మీ పేరు, తల్లిదండ్రుల పేరు, వయసు చిరునామా సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని, కుటుంబంలోని అందరి సభ్యుల పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారించు కొని సక్రమంగా పూరించి తిరిగి బిఎల్ఓ లకి అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్ శ్రీమతి వినయ్ శీల శ్రీరామ్, బిఎల్ఓ రమేష్, సూపర్వైజర్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ వేములవాడ మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.





**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 25**

ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ అవునూరి ప్రభాకర్ మాదిగ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ గారు పాల్గొన్నారు. పుట్ట రవి మాదిగ గారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. జూలై 7న జరిగే 32వ ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినొచ్చవం గణంగా నిర్వహించలని అన్నారు. ఇట్టి సమావేశం లో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మన్ మాదిగ వి.హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ సడిమెల శోభారాణి మాదిగ ఎం.ఆర్ పిఎస్ జిల్లా కో కన్వీనర్ ధోబ్బల ఆనంద్ మాదిగ ఎం.ఆర్.పి.ఎస్ వేములవాడ మండల కన్వీనర్ సామల్ల ప్రతాప్ మాదిగ గారు కో కన్వీనర్ గుడిసె అరుణ్ కుమార్ మాదిగ ఎం.ఆర్.పి.ఎస్ సినియారు నాయకులు నేదురి నారాయణ మాదిగ గుడిసె మనోజ్ కుమార్ మాదిగ లింగంపల్లి కిరణ్ మాదిగ గారు కట్కూరి దివాకర్ మాదిగ ఏరెళ్ళి భాస్కర్ మాదిగ బండ మహేందర్ మాదిగ జింక ఎల్లయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్ విద్యార్థులకు జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐ.పి.ఎస్ సూచన"

- "మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దు ... సమాచారం ఉంటే వెంటనే 1908/112కు తెలియజేయండి జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐ.పి.ఎస్"
- కాగజ్ నగర్ లోని ఫాతిమ హై స్కూల్ నందు డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ
- డ్రగ్స్ అవగాహన కోసం షార్ట్ ఫీలిమ్స్ ద్వారా ప్రదర్శన




**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 25, 2026:**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా హై స్కూల్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.

డ్రగ్స్ అనేవి వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం మరియు దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థ పనితీరులో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. విద్యార్థి దశలో నుండే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు.

మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు.

అలాగే ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు లేదా అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినట్లయితే వెంటనే 1908 డ్రగ్స్ కంట్రోల్ హెల్ప్‌లైన్, 112 ఎమర్జెన్సీ నంబర్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై రూపొందించిన షార్ట్ ఫిలిమ్స్‌ను విద్యార్థులకు ప్రదర్శించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల యువత జీవితాలు ఎలా నాశనమవు తున్నాయో,వాటికిదూరంగాఉంటేనేవిజయవంతమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని చిత్రాల ద్వారా వివరించారు. అనంతరం "నో టూ డ్రగ్స్ , ఎస్ టూ లైఫ్స్"అని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్లోరీ,పాఠశాల మేనేజర్ మెరిటా, ఉపాధ్యాయులు, కాగజ్ నగర్ డిఎస్పి వహీదుద్దీన్,టౌన్ సీఐ ప్రేమ్ కుమార్,రూరల్ సీఐ కుమార స్వామి , సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : గోడిశాల రామనాథం.




**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 25.**
పినపాక మండలం, అమరారం గ్రామపంచాయతీ పరిధిలోని సామర్లకోట గ్రామంలో గురువారం బోర్‌వెల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అమరారం సర్పంచ్ కొట్టెం శోభారాణి బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాద్రి డీసీసీ ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా బోర్‌వెల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోయం సరస్వతి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమరం లాలయ్య, పాయం భాస్కర్, మార్త మనోజ్, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి కొత్త ఎమ్మార్వోకు కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 25**
ఈరోజు మల్కాజిగిరి నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన మేడం కు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా నాయకులు ఎమ్మార్వో మేడంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.
మల్కాజిగిరి ప్రాంత అభివృద్ధికి రెవెన్యూ శాఖ తరఫున పూర్తి సహకారం అందించాలని కోరారు.
ఎమ్మార్వో మేడం నాయకుల అభినందనలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,
కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ హోదాతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం : సామాజిక కార్యకర్త కర్నే రవి.

**జన సముద్రం న్యూస్ , జూన్ 25.**
**పినపాక నియోజకవర్గం ప్రతినిధి,**
గ్రామపంచాయతీగా ఉన్న మణుగూరును మున్సిపాలిటీగా మార్చిన తరువాత స్థానిక పేద, నిరుద్యోగ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల మంజూరు నిలిచిపోయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
మణుగూరు మున్సిపాలిటీ హోదాపై కోర్టులో డబ్ల్యు.పి . No.12568/2005, 14613/2005 తదితర కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు మణుగూరును మున్సిపాలిటీగానే పరిగణిస్తూ ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారు. దీంతో మున్సిపల్ నిబంధనల ప్రకారం కుటుంబ వార్షిక ఆదాయాన్ని రూ.1.50 లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు నమోదు



చేస్తున్నారు. అయితే, ఈ-పాస్ పోర్టల్‌లో మణుగూరు ఇప్పటికీ గ్రామీణ ప్రాంతంగానే నమోదై ఉంది. గ్రామీణ ప్రాంతాలకు వర్తించే నిబంధనల ప్రకారం కుటుంబ ఆదాయం రూ.1 లక్షలోపు ఉంటేనే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉంటుంది. రెవెన్యూ శాఖ జారీ చేస్తున్న ఆదాయ ధృవీకరణ పత్రాల్లో ఆదాయం రూ.1 లక్షకు మించి నమోదవుతుండటంతో వేలాది మంది విద్యార్థుల దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి.
ఈ సమస్యపై స్పందించిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి డిప్యూటీ తహసీల్దార్ కారం. రామారావుకుగురువారం వినతిపత్రం అందజేశారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేసి స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్య కలగానే మిగిలిపోతుందని, ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ రవీందర్ రెడ్డి.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి , జూన్ 25.**
యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ వంటి సామాజిక దురాచారాలకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి సూచించారు.
గురువారం శ్రీవిద్య జూనియర్ కళాశాలలో డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో "ఆంటీ-డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని, ఈ సమయంలో చెడు అలవాట్లకు బానిసైతే లక్ష్యాలను చేరుకోవడం కష్టమవుతుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజం, దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా



లేదా వినియోగంపై ఏవైనా అనుమానాలు, సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్, శ్రీవిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా , అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణలో ప్రజల వినతులు, సమస్యల పరిష్కారం, పెండింగ్ అంశాలతో డాక్యుమెంట్ చేయాలి,

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25, 2026:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ఫలితాలు, భవిష్యత్తు కార్యచరణపై నివేదిక సిద్ధం చేయాలని, ప్రజల వినతులు, సమస్యల పరిష్కారం, పెండింగ్ అంశాలపై డాక్యుమెంట్ రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో 99 రోజుల పాటు చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ దివ్య దేవరాజన్, మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులకు సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ప్రతి గ్రామంలో 4 రకాల చెత్త నిర్వహణ చేపట్టాలని, వ్యర్థాల నుంచి ఉపయోగకర ఉత్పత్తుల తయారీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ కొరకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆధ్వర్యంలో తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట కుంట, ప్రతి ఊరిలో ఊట కుంట ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, దాదాపు 50 లక్షల మంది మహిళలకు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారుచేసే అవకాశాన్ని స్వయం సహాయక సంఘాలకు కల్పించి ఆదాయ వనరులను పెంపొందించడం జరిగిందని తెలిపారు. దాదాపు 1 లక్ష మంది విద్యార్థులకు దుస్తులు అందించడం జరిగిందని, విద్యా సంస్థల సమీపంలో ఎలాంటి మురికి ప్రాంతాలు లేకుండా శుభ్రపరచాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి వంటి హానికర పదార్థాలను పూర్తిగా నిరోధించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పంట మార్పిడి విధానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పంట మార్పిడి వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని, అదనపు ఆదాయాన్ని వృద్ధి చేసుకునేలా అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. విద్య ఆవశ్యకతను తెలుసుకొని ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఒక్కరూ చదువుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో విద్యారంగంలో అమలు చేస్తున్న విధానాలు అభినందనీయమని, భవిష్యత్తులో ఇలాగే కొనసాగించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతో సెంట్రింగ్ యూనిట్లు, ఫ్లై యాష్ బ్రిక్స్ యూనిట్ల ఏర్పాటుతో పాటు ఇతర వ్యాపార రంగాలలో





రాణించేలా చేయూత అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్వరలో ప్రభుత్వం పింఛన్ల విషయంలో ప్రజలకు శుభవార్త చెబుతుందని, పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల జీవన ప్రామాణికరణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇన్స్టంట్ స్పౌస్ పెన్షన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, సంబంధిత పరిష్కార నివేదిక పత్రాలను పోర్టల్ లో నమోదు చేయాలని, సమస్యల పరిష్కార విధానం నిజాయితీగా, పారదర్శకంగా ఉండాలని తెలిపారు.
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 3 వేల 73 మంది వ్యాధిగ్రస్తులను పరీక్షించి 251 మంది చిన్నపిల్లల వైద్య నిపుణుల ద్వారా అందించడం జరిగిందని, క్షయ నిర్మూలనలో భాగంగా 3 వేల 190 మంది అనుమానితులకు ఎక్స్ రే తీసి 89 మంది వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. యాంటీబయోటిక్ అధిక వినియోగంపై నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అధిక మొత్తంలో సదరం శిబిరాలలో దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అరవై అలైవ్ లో భాగంగా రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరిగిందని, ప్రమాద ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని వసతి గృహాలలో పారిశుధ్యం, ఆహార నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరిగిందని, జిల్లాలో బాలికల విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో భోజనశాల, అదనపు గదుల నిర్మాణం చేపట్టి అవసరమైన సామాగ్రి సమకూర్చడం జరిగిందని, ఈ విద్యాలయాలలో పరిమితికి మించి అడ్మిషన్లు అందించి విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనాధలు, ఒక తల్లి/తండ్రి గల పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు, నిత్యవసరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు వేదికలలో సమావేశాలు నిర్వహించి భూసార పెంపుదల, ఎరువుల బుకింగ్, ప్రకృతి వ్యవసాయం, ఉద్యానవన పంటలు, పంట మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ఇప్పటివరకు 10 వేల 305 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, 2 వేల 132 ఇండ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.
అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వి.బి.జి. రాంజీ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అధికారులు తమ పరిధిలోని గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పారిశుధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు అందించాలని, త్వరలో కార్మికులకు బీమా సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, కుక్కలు, కోతుల బెడద నివారణ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాల మార్పిడిలో అక్రమాలకు తావు లేకుండా పర్యవేక్షించడంతో పాటు సోలార్ విద్యుత్ ను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ ఆర్థిక వనరుల అభివృద్ధి దిశగా ప్రణాళిక రూపొందించుకుని తదనగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శుక్రవారం,జూన్ 26,2026

# గజమాలయాత్రకు తరలివెళ్ళిన శెట్టిబలిజ సంఘస్థులు.







**మొగల్తూరు జూన్ 25 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

కోనసీమ అంబేద్కర్ జిల్లా అప్పన్నపల్లి బాల బాలాజీ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్మాణకర్త మొల్లేటి రామరాస్వామికి శెట్టిబలిజ సంఘాల ఆద్వర్యంలో గురువారం గజమాలయాత్ర నిర్వహించారు. ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయం నుండి ప్రత్యేక వాహనంపై బాల బాలాజీ స్వామికి, మొల్లేటి రామస్వామికి భారీ గజమాలలను ఊరేగిస్తూ బైక్లు, ప్రత్యేక కార్లుతో సంఘీయులు గజమాలయాత్ర ప్రారంబించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన శెట్టిబలిజ సంఘ పెద్దలు, యవకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఆలయం వద్ద రాష్ట్ర కాపుకార్పోరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీ, మాజీ ఎమ్మెల్యేలు కొత్తపల్లి జానకిరామ్, బండారు మాధవ నాయుడులు స్వాగతం పలకగా మార్గమద్యలో స్ధానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం నరసాపురం ఇన్చార్జ్ పొత్తూరి రామరాజులు కలుసుకుని సంఘీబావం తెలిపారు. మండలంలోని శెట్టిబలిజ గ్రామ సంఘాల నాయకులు ఈ గజమాలయాత్రకు పూర్తి ఏర్పాట్లు చేశారు. కుక్కలవారితోటలో సంఘీయుల సమీకరణకు పంపన శ్రీకృష్ణ భగవాన్లు ప్రోత్సాహన్ని అందించారు.

# ఇసుక డంపును సీజ్ చేసిన సీఐ వెంకటేష్



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 25**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట. మండలం దుమాల గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్ద 60 ట్రిప్పుల ఇసుకనుగుర్తించి అనుమతి లేదు అనే వార్తలు రావడంతో అధికారులు స్పందించి వెంటనే సీజ్ చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓదెల వెంకటేష్ అన్ని పత్రికల్లో వార్త రావడంతో స్పందించిన అధికారులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో క్రింది స్థాయి అధికారులను వివరాలు అడుగుతూ కట్టడాలే లేని వద్ద ఎందుకు ఇంత ఇసుక అని ప్రశ్నించారు. పలువురి ఆరోపణల ప్రకారం ఇసుక అధికారుల ఆధ్వర్యంలోనే తప్పుదోవ పడుతుందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి అధికారులను వివరణ అడగగా అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాసిల్దార్ కార్యాలయం అండదండలతోనే ఇసుక నడుస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు దీనిపై తాసిల్దార్ సుజాతను వివరణ కోరగా పరిమిషన్ ఉంది కానీ ట్రక్ సీట్లో ఉన్న చోట కాకుండా వేరే కాడ తరలించడంపై అనర్ధాలు జరిగినాయి అని వివరణ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ను వివరణ కోరగా ఇలాంటి సంఘటనలు జరుగుతే వెంటనే చర్యలు తీసుకుంటామని ఇందిరమ్మ ఇండ్ల కు వెంటనే ఇసుక సరఫరా చేయాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారిని వివరణ కోరగా వారు కూడా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపి క్రింది స్థాయి అధికారులను విచారించారు ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ స్పందించడంతో క్రింది స్థాయి అధికారులు వెంటనే స్పందించి ఇసుక డంపును సీజ్ చేసినట్లు తెలిపారు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓదెల వెంకటేష్ ను వివరణ కోరగా ఇసుక సిజ్ చేసి వివరాలన్నీ సంబంధిత తాసిల్దార్ కు పూర్తి వివరాలను అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు కాకుండా అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు

# బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి

**జనసముద్రం న్యూస్ 25/06/2026**

అమడగూరు మండల పరిధిలోని జౌకల గ్రామంలో ఆదర్శ రూరల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అండ్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమడగూరు మండలం వెలుగు ఏపిఎం భారతి హాజరు కావడం జరిగింది అలాగే ఆదర్శ రూరల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అండ్ సొసైటీ అధ్యక్షులు కె.లక్ష్మీ దేవమ్మ మరియు శివానంద మరియు గ్రామ పంచాయతీలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై బ్యాంకు సేవల యొక్క ఉపయోగాలు మరియు బీమాలు మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాలు తెలుసుకోవడం జరిగింది అలాగే బ్యాంకు సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకులలో ఉన్న అన్ని సంక్షేమ పథకాలు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఖాతాదారుడు కచ్చితంగా ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలియజేయడం జరిగింది మరియు సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930 కి కాల్ చేయాలని రైతులకు అవగాహన సదస్సులో తెలియజేయడం జరిగింది.

# కృష్ణపట్నం పోర్టు వరకు జాతీయ రహదారి నిర్మాణం

**నెల్లూరు, జూన్ 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

సర్వేపల్లి నియోజకవర్గం లోని కృష్ణపట్నం పోర్టు వరకు భారత ప్రభుత్వం జాతీయ రహదారి నిర్మాణం చేయనుంది. నారికేల్లపల్లి నుంచి ముత్తుకూరు మీదుగా గోపాలపురం వరకు విస్తరణ చేపట్టనున్న రోడ్డు నిర్మాణంలో సర్వే కార్యక్రమాన్ని గురువారం రెవిన్యూ శాఖ చేపట్టింది.5.175 కిలోమీటర్ల పొడవున పోర్ట్ వరకు భారత మాల పరియోజన ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని సర్వే బృందం వెల్లడించింది. జాతీయ రహదారి రోడ్డు నిర్మాణంలో నివాస గృహాలు తోపాటు వాటి స్థితిగతులు గుర్తించి ఖాళీ స్థలాలు నమోదు



చేసుకున్నామని సర్వే అధికారులు తెలిపారు.



# అభిషేక్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రామకృష్ణ నాయక్

**జనసముద్రంన్యూస్, పీఏపల్లి మండలం, నల్గొండ జిల్లా, జూన్ 25;**

పీఏపల్లి మండలం లోని బాలాజీనగర్ తండా కి చెందిన మంగు నాయక్ కుమారుడి రిసెప్షన్ కి విచ్చేసిన అభిషేక్ నాయక్ ను మెగావత్ రామకృష్ణ నాయక్ మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.










Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram